This mantra is revealed in the *Taittirīya Brahmaṇa* prathama kāṇḍa, tṛtīya praśna, tṛtīya anuvāka and as 21st mantra [1-3-3(21)]. This mantra is also called '*hiraṇyōdaśa mantrāḥ*'. Āpastaṃba Maharṣi explained about this mantra in his *Āpastaṃba Sutra*. This famous mantra is recited after completing the puja in the temples, home, and other spiritual functions while offering Ārati or Mangaḻa hārati to God (a wave offering to a deity using sesame oil with wick or camphor).

## Mantra word meaning

मधोः पूर्णम् – Because of honey (with honey) complete; हिरण्यपात्रम् – Vessel made of gold; मधव्यः असानि – Accompanied with wealth and all kinds of food grains; ददाति – An offering to the *Ṛtvik* or priest; एकधा – Along with Gurivenda (*Kṛṣnala* or *Guñja*,) seed; ब्रह्मणे – For Brahma; उपहरति – The gold vessel should be offered; एकधैव – At one time; यजमाने – The

sacrificer (one who performs *Yajña*); आयुः – Longevity or Duration of life; तेजः – Lustre (vital power); दधाति – One who establishes.

**Mantra meaning**

In this mantra the *Dakṣina* (the offering made to *Ṛtvik* / *Purohit*) feature is imposed. The sacrifice/master of the *Yajña* should carry a golden vessel filled with honey will be given as a gift to the *Ṛtvik*/*Brahma*, accompanied with wealth and all kinds of food grains. *Kṛṣnala's* donation is prescribed along with the golden vessel/pot donation. *Kṛṣnala* means Gurivenda seed. Along with the golden vessel, *Kṛṣnala* should be offered to the *Ṛtvik* or *Brahma*. By that donation the *Brahma*/*Ṛtvik* establishes longevity and vital power in the *Yajñakarta* (one who performs the *Yajña*).

**Explanation**

There are five characteristics in this mantra. They are as following:

1. ***Golden vessel or pot*** – (1) *harya* + *kanyan* – *haryati dīpyatē* – meaning 'Shining', 'Gold'; (2) *harya* + *kanyan* – *haryatē kāmyatē janaiḥ* – meaning 'Wanted by the people'; (3) *hri* + *ram* + *yat* – *hitaṃ ārōgyāya ramaṇaṃ darśanāya* – meaning 'Good for health'. The name *Hiraṇyagarbhaḥ* means Brahma and also Surya. Among the metals, gold is the precious metal and is the best for donation.
2. ***Madhu*** – *man* + u – *manyaṃtē viśēṣēṇa jānaṃti yasmin* – meaning 'Specially known', 'good luck'. This mantra invokes sweetness and pleasantness all around. At the outset, sweetness is sought for the person who performs *Yajña*. It is the Vedic attitude and activities that are nature-friendly and sustainable where nature's re-sources are used with an attitude of sharing, and not exploiting. This mantra addresses nature as divinity by donating honey (Madhu). Plants and trees, heaven and earth, rivers and oceans, cows and the sun are not mere insentient components of nature, but entities pulsating with divinity. The mantra also indicates that the Vedic way of life is simple and close to nature.
3. ***Dakṣina*** – We offer *Dakṣina* to the *Ṛtvik*/*Purohit* after satisfactory completion of a sacrifice/*Yajña* or a homa or a puja in the home. The word *Dakṣina* is derived from the grammatical root words (*dhātu*) are: (1) *dakṣa* + *inan* – *dakṣatē utsahatē kāryēṣu samarthō bhavati* – meaning 'doing things efficiently'; (2) *dakṣa* + *isas* - *dakṣatē utsahatē*

*paracchaṃdēṣu parakāryēṣu* – meaning 'He who shows enthusiasm in works'; 'simple-minded'. It literally means a fee or remuneration or honorarium for services rendered (chiefly of a religious kind). It is also a present or gift of money to a Brahmaṇa at the performance of any religious rites.

4. ***Ṛtvik/Priest*** – The *Yajurveda Saṃhita* described that a priest appointed to perform particular rites at a *Yajña* or sacrifice. There are 16 orders of Vedic priests described and their positions of sitting places in a *Yajña* are also specified in the Yajurveda. The root word *Ṛtvik* is *ṛtu* + *yaj* + *kvin* – *ṛtau yajati* – meaning 'He who performs *Yajña* on time'; 'He who is offered money, grains, cows and others by the sacrifice'.
5. ***Kṛṣnala*** – The history of weights and weighing devices in ancient India dates back to the Vedic period. The Yajurveda described the usage of *Kṛṣnala*, the seed of *Abrus precatorius* (*guñja*), as a unit of measurement for weight. In the sense of a weight, it occurs in the Yajurveda Saṃhitā, such as the *Taittirīya Saṃhitā* (2-3-2, || *Śatakṛṣṇalāṃ niravapat* ||), *Maitrāyaṇī Saṃhitā* (2-2-20), *Kāṭhaka Saṃhitā* (11-4) and later in the *Taittirīya Brāhmaṇa* [1-3-6 (7), || *Kṛṣṇalaṃ kṛṣṇalaṃ vājasṛdbhyaḥ prayacchati* ||]. These seeds are red in colour with black-spot on its back. Till recently, these *Kṛṣnala* seeds are used to weigh gold by the gold merchants. The botanical name of the plant is *Abrus precatorius*, commonly called as Crab eye.

In the Sanatana Dharma, a priest is respected and treated as an equivalent to *Brahma*. The offerings that are made to a priest after a *Yajña* or puja should be done whole-heartedly and with interest. In the *daśa* (10) *dānas* (charity), the *hiraṇy*a and the *dhānya dāna* are two important for human beings to follow. Also, the *hiraṇy*a *dāna* is one among the *ṣōḍaśa* (16) *dānas*. The salvation of Human beings can be done through *dāna*.

The importance and significance of *dāna* is described by Krishna *Paramatma* in the Srimad Bhagavad Gita. He describes the right and wrong forms of *dāna* in the 17th Chapter, verses 20 through 25. It defines *sāttvikam* (good, enlightened, pure) charity, in verse 17.20, as that given without expectation of return, at the proper time and place, and to a worthy person. It defines *rajasa* (passion, ego driven, active) charity, in verse 17.21, as that given with the expectation of some return, or with a desire for fruits and results, or grudgingly. It defines *tamas* (ignorant, dark, destructive) charity, in verse 17.22, as that given with contempt, to unworthy person(s), at a wrong place and time. It suggests that the steadiness in *sāttvika dāna*, or the good form of charity is better;

and that *tamas* should be avoided. These three psychological categories are referred to as the *guṇas* in Hindu philosophy. The fruits of all actions belong to God, and hence, any *Yajña* (sacrifice), *tapaḥ* (austerity), and *dānam* (charity), must be consecrated by offering it for the pleasure of the Supreme Lord. In the Chapter 17th of 25th mantra, Krishna Bhagavan glorifies the sound vibration '***Tat***', which refers to *Brahman*. Chanting *Tat* along with austerity, sacrifice, and charity symbolizes that they are not to be performed for material rewards, but for the eternal welfare of the soul through God-realization.

*– Harih OM –*

*– Om tat sat –*

## About the Author



**Dr. Raghava S. Boddupalli**, MSc., PhD – Worked as a scientist in the field of Plant Biology for over 35 years. In the last fifteen years, he has completed studying the Krishna Yajurveda. This has inspired him to publish several research articles on Vedas in relation to Botany in national and international scientific journals. He has also completed two Veda Projects titled, '*Plant Biology of Yajurveda*' and '*Plants of Atharvaveda - Their Descriptions and Uses*' sponsored by the Indian National Science Academy (INSA), New Delhi. He has edited and published three Veda books namely, '*Taittirīya Yajurvēdīya Āśīrvāda Manjarī*', '*Abhiśravaṇa Mantrah*' and '*Agnimantra Manjarī*'. Dr. Raghava has been serving as an Editor-in-Chief for the *vEda vaaNee* e-Journal since its inception.

# పిత్రు తర్పణ విధి - పుణ్య ఫలం

## [The Duty of Offering *Tarpanam* to Ancestors - Fruit of virtue]

**Archakam Ramakrishna Deekshitulu**

Present Hereditary Archaka at Sri Venkateswara Swami Temple, Tirumala Hills

**అర్చకం రామకృష్ణ దీక్షితులు**

అనువంశిక అర్చకులు, శ్రీవారి ఆలయం, తిరుమల

### Abstract

*Tarpana vidhi* is the act of offering water mixed with sesame seeds to the ancestors to satisfy their thirst and hunger. This is also called as *Pitru Yajña*. *Pitru tarpanam* is offered to three generations of ancestors viz: paternal and maternal father, grandfather and great grandfather and their respective wives so that they are exalted to higher spiritual planes. We invoke the pitrus in the form of the presiding deities of the *pitru Loka* and the *tarpanam*, the vasu, rudra and Aditya, on the bhugnam /koorcham, in due order of the three generations. We offer water which they love and black tila with mantras. We then request at the end of the *tarpanam*, that this tila and water be converted into suitable food for the pitrus may it be amrutam, ghee, water, milk, grass, blood or any other food according to their present requirement. They may be in heaven, may be reborn as men or trees or in any other form.

* * *

సనాతన ధర్మం ప్రకారం, జీవుడు మరణించిన తర్వాత చేసే పిత్రు కార్యాలు కేవలం ఒక ఆచారం కాదు, అది ఒక ఆధ్యాత్మిక విజ్ఞానం. అమావాస్య తిథి నాడు పిత్రు దేవతల నిరీక్షణ మరియు వారు పునర్జన్మ పొందినా మనం ఇచ్చే తర్పణాలు వారికి ఎలా చేరుతాయి అనే విషయాలను తెలుసుకునే ప్రయత్నం చేద్దాం!

సనాతన ధర్మంలో పిత్రు లోకానికి ఒక ప్రత్యేక విశిష్టత ఉంది. పురాణాల ప్రకారం పిత్రు లోకానికి అధిపతి యమధర్మరాజు. చంద్రుని ఊర్ధ్వ భాగంలో ఉండే ఈ లోకంలో పిత్రు దేవతలు వాయు రూపంలో నివసిస్తారు. ప్రతి అమావాస్య నాడు సూర్యచంద్రులు ఒకే రాశిలో కలిసినప్పుడు, పిత్రు లోక వాసులకు భూలోకానికి వచ్చే అవకాశం లభిస్తుంది.

పిత్రు దేవతలు తమ వంశీయుల నుండి ఆశించేది కేవలం కొద్దిపాటి జలం మరియు తిలలు మాత్రమే. అమావాస్య రోజున వారు తమ సంతానం వాకిలి వద్దకు వచ్చి నిలబడతారని వరాహ పురాణం స్పష్టం చేస్తోంది:

**ఆదిత్యే అహని సంప్రాప్తే గచ్ఛంతి పితరః స్వయం |**

**పుత్ర ద్వారేషు తిష్ఠంతి క్షుత్ పిపాసా సమన్వితాః ||**

(వరాహ పురాణం)

సూర్యుడు, చంద్రుడు కలిసే అమావాస్య నాడు పితృ దేవతలు ఆకలి దప్పులతో తమ సంతానం ఇంటి గుమ్మం వద్ద నిలబడి ఉంటారు. సూర్యాస్తమయం వరకు వారు వేచి చూసి, తర్పణం లభించకపోతే నిరాశతో తిరిగి వెళుతూ, ఆ వంశీయుల శక్తిహీనతకు విచారిస్తారు.

**ఒకవేళ మన పితృ దేవతలు పునర్జన్మ పొందితే తర్పణాలు ఎలా అందుతాయి?**

చాలామందికి కలిగే సందేహం ఏమిటంటే, "మన పితృ దేవతలు మరణించిన తర్వాత ఇప్పటికే మరో జన్మ (పశువుగానో, పక్షిగానో లేదా మనిషిగానో) ఎత్తి ఉంటే, మనం ఇచ్చే ఈ తర్పణాలు వారికి ఎలా చేరుతాయి?" దీనికి మార్కండేయ పురాణం మరియు మత్స్య పురాణం అద్భుతమైన వివరణ ఇచ్చాయి.

పితృ దేవతలు ఏ రూపంలో, ఏ లోకంలో ఉన్నప్పటికీ, మనం ఇచ్చే తర్పణాలు వారికి ఆయా రూపాలకు అనుగుణమైన ఆహారంగా మారి అందుతాయి. దీనికి ప్రమాణ శ్లోకం:

**నామగోత్రం పితౄణాం తు ప్రాపకం హవ్యకవ్యయోః ।**

**మంత్రాస్తజ్జలధారాశ్చ దత్తం నయంతి తత్ఫలమ్ ॥**

(మత్స్య పురాణం)

మనం చెప్పే పేరు (నామం), గోత్రం మరియు మనం పలించే మంత్రం అనేవి ఆ తర్పణాన్ని సరైన చిరునామాకు చేరవేసే వాహకాలుగా పనిచేస్తాయి. దీనిని అర్థం చేసుకోవడానికి ఒక చిన్న ఉదాహరణ: మనం ఒక వ్యక్తికి మనీ ఆర్డర్ పంపితే, ఆ వ్యక్తి ఎక్కడ ఉన్నా పోస్టల్ వ్యవస్థ రూపం మార్చి (కాగితాన్ని నగదుగా మార్చి) అతనికి ఎలా అందజేస్తుందో, అలాగే మనం ఇచ్చే జలం కూడా వారి స్థితిని బట్టి మారుతుంది.

**శ్రీమద్భాగవతం మరియు శ్రీ కూర్మ పురాణం ప్రకారం:**

★ ఒకవేళ పితృ దేవతలు దేవతలుగా జన్మిస్తే - మనం ఇచ్చే తర్పణం వారికి 'అమృతం' గా అందుతుంది.

★ వారు గంధర్వులుగా ఉంటే - 'భోగ్య వస్తువుల' రూపంలో అందుతుంది.

★ పశువులుగా జన్మిస్తే - 'గడ్డి (తృణం)' రూపంలో అందుతుంది.

★ మనుష్యులుగా జన్మిస్తే - 'అన్నం' రూపంలో అందుతుంది.

★ రాక్షస యోనిలో ఉంటే - 'మాంసం' రూపంలో అందుతుంది.

ఏ రూపంలో ఉన్నా, వారు తృప్తి చెందడం వల్ల కలిగే శుభ ఫలితం మాత్రం తిరిగి వారి వంశీయులకే చేరుతుంది.

శ్రీ మద్భాగవతం కూడా మనం వదిలే తర్పణాలను పితృ దేవతలు ఎలా స్వీకరిస్తారో తెలుపుతుంది.

**యథా గోషు ప్రనష్టాసు వత్సో విందతి మాతరమ్ ।**

**తథా శ్రాద్ధేషు దత్తాన్నం మంత్రో నయతి పితౄన్ ॥**

భావం: వందలాది ఆవుల మందలో ఉన్నప్పటికీ, దూడ తన తల్లిని (ఆవును) ఎలా వెతుక్కుంటూ వెళ్తుందో, అలాగే మనం చదివే మంత్రం, ఇచ్చే నామ గోత్రాలు ఆ తర్పణాన్ని మన పితృ దేవతలు ఏ జన్మలో, ఏ రూపంలో ఉన్నా వారి వద్దకు చేరవేస్తాయి.

వారు మనిషిగా పుడితే వారికి మంచి ఆహారం రూపంలో, పశువుగా పుడితే గడ్డి రూపంలో, దేవతగా ఉంటే అమృతం రూపంలో మనం ఇచ్చే తృప్తి వారికి

అందుతుంది. వారు తృప్తి చెందడం వల్ల కలిగే 'పుణ్య శక్తి' వారి ఆశీస్సుల రూపంలో తిరిగి మనకు, మన సంతానానికి రక్షణ కవచంలా నిలుస్తుంది.

అందుకే "**శ్రద్ధయా దీయతే ఇతి శ్రాద్ధం**" - అంటే నమ్మకంతో, భక్తితో ఇచ్చేది ఏదైనా అది వారిని చేరుతుంది.

**సనాతన ధర్మంలో తర్పణ ఫలం**

పితృ దేవతలు తృప్తి చెందితే వారు ఇచ్చే ఆశీస్సులు వంశాన్ని రక్షిస్తాయి. దీనిపై యాజ్ఞవల్క్య స్మృతి ఇలా చెబుతోంది:

**ఆయుః ప్రజాం ధనం విద్యాం స్వర్గం మోక్షం సుఖాని చ ।**

**ప్రయచ్ఛంతి తథా రాజ్యం పితరః శ్రాద్ధతర్పితాః ॥**

(యాజ్ఞవల్క్య స్మృతి)

శ్రద్ధతో తర్పణం విడిచే వారికి ఆయుష్షు, సత్సంతానం, ధనం, విద్య, స్వర్గ సుఖాలు మరియు మోక్షం లభిస్తాయి. నువ్వులు (తిలలు) లేకుండా చేసే తర్పణం పితృ దేవతలకు చేరదు. నల్ల నువ్వులు పితృ కార్యాలకు అత్యంత శ్రేష్ఠమైనవి, ఎందుకంటే అవి విష్ణుమూర్తి దేహం నుండి ఉద్భవించి, రాక్షస శక్తులను దరిచేరనివ్వకుండా పితృ దేవతలకు ఆహారాన్ని సురక్షితంగా అందజేస్తాయి.

కావున, పితృ దేవతలు ఏ లోకంలో ఉన్నా, ఏ జన్మలో ఉన్నా, వారి పట్ల కృతజ్ఞతతో అమావాస్య నాడు తర్పణం వదలడం ప్రతి ఒక్క సనాతన ధర్మం అవలంబించే వారి పరమ కర్తవ్యం.

సనాతన ధర్మ శాస్త్రాల ప్రకారం అమావాస్య తర్పణం విడిచేటప్పుడు అనుసరించాల్సిన క్రమం, ఎవరెవరికి తర్పణాలు ఇవ్వాలి మరియు ఏ నియమాలు పాటించాలి:

తర్పణం అంటే '**తృప్తి పరచడం**'. మనం వదిలే తిల తర్పణాలను స్వీకరించడానికి పితృ దేవతలు ఒక క్రమ పద్ధతిలో వస్తారు. మన వంశ వృక్షంలోని మూడు తరాల పితృ దేవతలకు (పితృ త్రయం) ప్రాధాన్యత ఇస్తూ ఈ ప్రక్రియ సాగుతుంది.

**తర్పణ క్రమం: ఎవరెవరికి ఇవ్వాలి?**

శాస్త్రం ప్రకారం తర్పణాన్ని ప్రధానంగా మూడు వర్గాలుగా విభజించి ఇస్తారు:

1. **పితృ వర్గం** (తండ్రి వైపు వారు):

మొదటగా తండ్రి వైపు ఉన్న పితృ దేవతలకు తర్పణం ఇవ్వాలి.

- ★ పితృ: తండ్రి
- ★ పితామహ: తాత
- ★ ప్రపితామహ: ముత్తాత

అలాగే వారి భార్యలకు కూడా క్రమ పద్ధతిలో ఇవ్వాలి.

౨. **మాతృ వర్గం** (తల్లి వైపు వారు - మాతామహులు):

తల్లి తరపు వంశీయులకు ఇచ్చే తర్పణం చాలా ముఖ్యం.

- ★ మాతామహ: తాత (తల్లికి తండ్రి)
- ★ ప్రమాతామహ: ముత్తాత
- ★ వృద్ధ ప్రమాతామహ: తాతకు తాత

వీరి భార్యలకు కూడా తర్పణాలు సమర్పించాలి.

తర్పణం విడిచేటప్పుడు పాటించవలసిన ముఖ్య నియమాలు తర్పణ ప్రక్రియ ఫలితాలనివ్వాలంటే సనాతన ధర్మం సూచించిన ఈ క్రింది నియమాలు తప్పనిసరి:

1. **దిశ** (Direction):

దేవ కార్యాలు తూర్పు ముఖంగా చేస్తాం, కానీ పితృ కార్యాలు ఎప్పుడూ దక్షిణ ముఖంగా (South-facing) ఉండి చేయాలి. పితృ లోకం దక్షిణ దిశలో ఉంటుందని పురాణ ప్రమాణం.

౭. **సమయం** (Timing):

అమావాస్య రోజున తర్పణానికి ఉత్తమ సమయం 'కుతప కాలం'. అంటే మధ్యాహ్నం 11:30 నుండి 12:30 మధ్య సమయం అత్యంత శ్రేష్ఠం. సూర్యుడు నెత్తిమీద ఉన్నప్పుడు పితృ దేవతల శక్తి ఎక్కువగా ఉంటుందని మత్స్య పురాణం చెబుతోంది.

3. **తిలలు** (నువ్వులు):

పితృ కార్యాలకు ఎప్పుడూ నల్ల నువ్వులనే వాడాలి. తెల్ల నువ్వులు దేవ కార్యాలకు వాడతారు.

"తిలాః పవిత్రాః సర్వత్ర రాక్షసానాం వినాశకాః"

అంటే నువ్వులు రాక్షస శక్తులను నాశనం చేసి, పితృ దేవతలకు హవిస్సును రక్షణగా చేరవేస్తాయి.

4. **యజ్ఞోపవీతం** (జంధ్యం):

జంధ్యం ఉన్నవారు తర్పణం ఇచ్చే సమయంలో దానిని 'ప్రాచీనావీతి' గా (కుడి భుజం మీదుగా ఎడమ వైపుకు) వేసుకోవాలి. దీనిని పితృ ముద్ర అంటారు.

5. **దర్భలు** (Darbha / Sacrificial grass):

చేతి వేళ్లకు దర్భతో చేసిన పవిత్రం ధరించాలి. దర్భాగ్రం ద్వారా వదిలే నీరు పితృ దేవతలకు అమృతధారగా అందుతుందని సనాతన ధర్మం పేర్కొంటుంది.

సనాతన ధర్మం ప్రకారం ప్రతి మనిషి జన్మతః మూడు రకాల ప్రధాన రుణాలతో పుడతాడు. అవి: దేవ రుణం, ఋషి రుణం, మరియు పితృ రుణం. వీటిలో 'పితృ రుణం' అత్యంత కీలకమైనది.

**పితృ రుణం అంటే ఏమిటి?**

మన ఉనికికి కారకులైన తల్లిదండ్రులు, వారి కంటే ముందున్న వంశపరంపర పట్ల మనం కలిగి ఉండే బాధ్యతనే పితృ రుణం అంటారు. మనకు ఈ శరీరాన్ని, వంశ నామాన్ని, సంస్కారాన్ని మరియు జీవన స్థితిగతులను అందించినందుకు గాను వారికి మనం తిరిగి చెల్లించవలసిన కృతజ్ఞత ఇది.

**తైత్తిరీయ సంహిత (కృష్ణ యజుర్వేదం) పితృ రుణం గురించి ఇలా స్పష్టం చేస్తోంది:**

**జాయమానో వై బ్రాహ్మణస్త్రిభిర్ఋణవా జాయతే ।**

**బ్రహ్మచర్యేణ ఋషిభ్యో యజ్ఞేన దేవేభ్యః ప్రజయా పితృభ్యః ॥**

దీని అర్థం: "ప్రతి మానవుడు పుడుతూనే మూడు రుణాలతో పుడతాడు. బ్రహ్మచర్యం (వేదాధ్యయనం) ద్వారా ఋషి రుణాన్ని, యజ్ఞ యాగాల ద్వారా దేవ రుణాన్ని, సత్సంతానాన్ని పొంది వంశాన్ని నిలబెట్టడం ద్వారా పితృ రుణాన్ని తీర్చుకోవాలి."

**పితృ రుణం ఎలా తీరుతుంది?**

పితృ రుణాన్ని తీర్చుకోవడానికి సనాతన ధర్మం రెండు మార్గాలను సూచించింది:

★ **సత్సంతానం (వంశాభివృద్ధి):** మన వంశం మనతో ఆగిపోకుండా, సన్మార్గంలో నడిచే సంతానాన్ని లోకానికి అందించడం ద్వారా పితృ రుణం తీరుతుంది. తద్వారా పితృ దేవతల నామ గోత్రాలు భూమిపై నిలిచి ఉంటాయి.

★ **ధర్మ కార్యాలు మరియు తర్పణాలు:** వారు బ్రతికున్నప్పుడు వారిని గౌరవించి సేవించడం (శ్రవణ భక్తి), వారు మరణించిన తర్వాత పితృ కార్యాలు (శ్రాద్ధము, తర్పణం) నిర్వహించడం.

**పితృ రుణం తీర్చుకోకపోతే కలిగే పరిణామాలు:**

ఒక వ్యక్తి పితృ రుణాన్ని విస్మరిస్తే అది 'పితృ దోషం'గా మారుతుంది. గరుడ పురాణం ప్రకారం, పితృ దేవతలు తృప్తి చెందకపోతే ఆ కుటుంబంలో:

★ సంతాన సమస్యలు కలగడం.

★ ఇంట్లో ఎప్పుడూ కలహాలు ఉండటం.

★ ఎంత సంపాదించినా ధనం నిలవకపోవడం.

★ కారణం లేని అనారోగ్య సమస్యలు తలెత్తడం జరుగుతుంది.

"**మాతృదేవోభవ.. పితృదేవోభవ**" అనేది సనాతన ధర్మ నినాదం. తల్లిదండ్రులు దైవ స్వరూపులు. వారు భౌతికంగా ఉన్నా లేకపోయినా, వారి పట్ల కృతజ్ఞతతో ఉండటం, అమావాస్య వంటి పుణ్య తిథుల్లో వారిని స్మరించుకోవడం ద్వారా పితృ రుణం నుండి విముక్తి లభిస్తుంది. పితృ దేవతలు తృప్తి చెందితే, వారి ఆశీస్సులు వేయి మంది దేవతల ఆశీస్సులతో సమానమని శాస్త్ర వచనం.

సనాతన ధర్మంలో తర్పణం వదిలే సంప్రదాయం లేదా వీలు లేని వారికి కూడా పితృ దేవతలను తృప్తి పరచడానికి ప్రత్యామ్నాయ మార్గాలను శాస్త్రాలు సూచించాయి. పితృ దేవతలు కేవలం మనం వదిలే నీటిని మాత్రమే కాదు, మన శ్రద్ధను, కృతజ్ఞతను కూడా ఆహారంగా స్వీకరిస్తారు.

తర్పణం వదలలేని వారు అనుసరించదగ్గ మార్గాలు ఇక్కడ ఉన్నాయి:

1. **స్వయంపాక దానం** (అన్నదానం)

తర్పణం ఇచ్చే వీలు లేని వారు అమావాస్య రోజున ఒక బ్రాహ్మణుడికి లేదా పేదవారికి 'స్వయంపాకం' (బియ్యం, పప్పు, కూరగాయలు, నెయ్యి, బెల్లం కలిపిన పదార్థాలు) దానం చేయాలి.

ప్రమాణం: "అశక్తః స్వయంపాకం తు దద్యాత్ విప్రాయ భక్తితః" - అంటే శక్తి లేని వారు భక్తితో విప్రునకు స్వయంపాకం సమర్పించాలి.

మనం ఇచ్చే ఈ అన్నం పితృ దేవతలకు తృప్తిని కలిగిస్తుంది.

౨. **గోగ్రాసం** (ఆవుకు గ్రాసం అందించడం)

సనాతన ధర్మంలో ఆవును 'సర్వదేవతా స్వరూపం'గా భావిస్తారు. ఆవు శరీరంలో పితృ దేవతలు కూడా నివసిస్తారని పురాణ వచనం. అమావాస్య నాడు ఆవుకు పచ్చగడ్డి, అరటిపండ్లు లేదా నానబెట్టిన బియ్యాన్ని తినిపించడం వల్ల పితృ దేవతలు అత్యంత తృప్తి చెందుతారు.

3. **తిల దానం** (నువ్వుల దానం)

తర్పణం విడిచే సంప్రదాయం లేని వారు, ఒక పాత్రలో నల్ల నువ్వులను ఉంచి, పితృ దేవతలను స్మరిస్తూ పాత్రతో సహా దానం చేయవచ్చు. నువ్వులు పితృ దేవతలకు అత్యంత ప్రీతిపాత్రమైనవి కాబట్టి, నేరుగా తర్పణం ఇవ్వలేకపోయినా ఈ దానం వారిని చేరుతుంది.

4. **దీప దానం**

ముఖ్యంగా మహాలయ అమావాస్య లేదా సాధారణ అమావాస్య సాయంత్రం వేళ ఆకాశం వైపు లేదా దక్షిణ దిశ వైపు చూపిస్తూ దీపం వెలిగించడం (ఆకాశ దీపం) వల్ల పితృ దేవతలకు దారి కనిపిస్తుందని, వారు సంతోషిస్తారని పద్మ పురాణం చెబుతోంది.

**5. పితృ గాయత్రి లేదా పితృ స్తోత్ర పఠనం**

ఏమీ చేయలేని స్థితిలో ఉన్నవారు, అమావాస్య నాడు దక్షిణ ముఖంగా కూర్చుని పితృ దేవతలను మనస్ఫూర్తిగా స్మరిస్తూ ఈ కింది మంత్రాన్ని చదువుకోవచ్చు:

**దేవతాభ్యః పితృభ్యశ్చ మహా యోగిభ్య ఏవ చ ।**

**నమః స్వధాయై స్వాహాయై నిత్యమేవ నమో నమః ॥**

ఈ మంత్రాన్ని పఠించడం వల్ల పితృ లోకంలో ఉన్న పితరులకు శక్తి అందుతుంది.

**6. శాస్త్రం చెప్పిన అత్యంత సరళ మార్గం** (విష్ణు పురాణం)

ఒకవేళ మీ వద్ద ధనం లేకపోయినా, దానం చేసే స్థితిలో లేకపోయినా ఏం చేయాలి? దీనికి విష్ణు పురాణం అద్భుతమైన పరిష్కారం చెప్పింది:

ఒక నిర్మానుష్యమైన ప్రాంతానికి వెళ్లి, రెండు చేతులూ ఆకాశం వైపు ఎత్తి, పితృ దేవతలను ఉద్దేశించి ఇలా ప్రార్థించాలి:

"నా దగ్గర పితృ కార్యాలు చేయడానికి ధనం లేదు, తర్పణం వదిలే అవకాశం లేదు. కానీ నా పితృ దేవతల పట్ల నాకు అపారమైన భక్తి ఉంది. ఓ పితృ దేవతలారా! నా భక్తిని స్వీకరించి మీరు తృప్తి చెందండి."

ఇలా మనస్ఫూర్తిగా ప్రార్థిస్తే, ఆ కృతజ్ఞతా భావమే వారికి అమృతంలా అందుతుంది. సనాతన ధర్మంలో బాహ్య ఆచారాల కంటే 'భావం' (Intent) ముఖ్యం.

అమావాస్య నాడు ఈ తర్పణ ప్రక్రియ ద్వారా మీ పితృ దేవతల ఆశీస్సులు మీ వంశంపై ఎల్లప్పుడూ ఉండాలని ఆశిస్తున్నాను.

- హరి: ఓమ్ -

- ఓం తత్సత్ -

## About the Author



**Sriman Archakam Ramakrishna Deekshitulu**, Present Hereditary Archaka, belongs to Gollapalli Family, in Lord Venkateswara Swami Temple, Tirumala Hills. Continuing the legacy of Archakatvam for over 5000 years, since from the begining of Kaliyuga, with the blessings of Lord Venkateswara and my ancestor, Sriman Gopinatha Deekshitulu, who was the first Vaikhanasa Archaka of Tirumala temple. He has been working for the Tirumala Sri Venkateswara for over 30 years. He has obtained MCA (Oracle DBA) and Vaikhanasa Agama Prava degrees. He has published books on Sri Venkatewara and several articles in Telugu and English languages on Temple Agama. He is an Honorary Adviser on Agama for the Tirumala Tirupathi Devasthanam (TTD), Tirumala.

# శ్రీరామశంబుక వృత్తాంతంలో ఒక దృక్కోణం

[A Perspective on the episode of Shri Rama and Shambuka]

ఇందారం శ్రీనివాస్ రావు

చారిత్రక పరిశోధకుడు మరియు వ్యవస్థాపకుడు, ఇండాలజీ మరియు సంస్క్రిట్ రీసెర్చ్, హైదరాబాద్

indaramsrinu@gmail.com

**సారాంశం**

రామాయణం ఇతిహాసం, మహాకావ్యమేకాక "ధర్మశాస్త్రం" కూడా. కనుకనే రామాయణాన్ని స్థూలంగా సీతారాముల చరిత్రగ చదవడమేకాక సూక్ష్మంగా అందులోని ధర్మవివేచన కూడా చేయాలి.

రావణుడు లేదా లక్ష్మణుడు లేదా శంబుకుడు లేదా మరెవరైనా, రామాయణంలో ధర్మానికి విరుద్ధంగా ఎవరు ప్రవర్తించినా, రాముడు అలాంటి అతిక్రమణలను ఎప్పుడూ ఉపేక్షించలేదన్న విషయం రామాయణం మొత్తంలో కనిపిస్తుంది. రాముడికి ధర్మమే ముఖ్యమైనది. కనుకనే "రామో విగ్రహవాన్ ధర్మః" - రాముడు ధర్మస్వరూపుడుగా ప్రసిద్ధుడు.

శ్రీరామశంబుక వృత్తాంతం రాముడు ఎలా రెండుకోణాల్లో న్యాయంచేయాల్సి ఉన్నదో వెల్లడిస్తుంది: 1) యుగధర్మ సంబంధమైన న్యాయం చేయడం మరియు 2) శంబుకుని మహాతపస్సును పరిగణనలోకి తీసుకొని అతనికి న్యాయం చేయడం. అందుకే వాల్మీకి మహర్షి ఈ ఘట్టాన్ని రామాయణంలో చేర్చాడు.

**Abstract**

Ramayana is not only an epic and a mahakavya, but also a dharmashastra. Therefore, apart from reading the Ramayana as the history of Sita and Rama, it should also be examined more subtly for its ethical discernment.

Whether it was Ravana, Lakshmana, Shambuka or anyone else, the Ramayana clearly shows throughout that whenever someone acted against dharma, Rama never tolerated such transgressions. For Rama, dharma was paramount. "रामो विग्रहवान् धर्मः I Rāmo vigrahavān dharmaḥ" - Rama is celebrated as the embodiment of dharma.

The episode of Shri Rama and Shambuka reveals how Rama had to administer justice from two perspectives: i) Justice with respect to Yuga-dharma and ii) Justice to Shambuka with respect to his great penance. This is precisely why Sage Valmiki included this episode in the Ramayana.

* * *

వాల్మీకిరామాయణం, ఉత్తరకాండలో ఉన్న శ్రీరామశంబుక వృత్తాంతం విషయానికొస్తే - రాముడు ధర్మయుక్తంగా పరిపాలిస్తున్న కాలంలో ఒకరోజు ఒక వృద్ధబ్రాహ్మణుడు మృతుడైన తన ఐదు సంవత్సరాల కుమారుని శరీరాన్ని రాజభవనద్వారం దగ్గరికి తెచ్చి ఆ బాలునికి మృత్యువు రావడానికి ఈ రాజ్యాధిపతి అయిన రాముని దోషం కూడా ఇందులో ఉన్నది. రాజులు ధర్మాన్ని కాపాడకపోవడం వల్లనే ప్రజలకు ఆపదలు వస్తాయని అన్నాడు (వాల్మీకి రామాయణం, ఉత్తరకాండ, సర్గ - 73).

ఈ విషయంలో పొరపాటు ఎక్కడ జరిగిందో తెలుసుకోవడానికి రాముడు మంత్రులు, సోదరులు, మహర్షులు మరియు పురప్రముఖులతో ఒక సమావేశాన్ని ఏర్పాటు చేసాడు. అప్పుడు అక్కడే ఉన్న నారదమహర్షి రామునితో మాట్లాడుతూ మొదటి మూడుయుగాల్లో క్రమంగా మూడువర్ణాలవాళ్ళకు తపస్సుచేయడం ధర్మం కానీ శూద్రునికి కాదు. శూద్రులకు కూడ రాబోయే కలియుగంలో తపశ్చర్యాప్రవృత్తి ఏర్పడుతుందన్నాడు. ప్రస్తుతం బాలుని మరణానికి కారణం రామునిరాజ్యంలో ఏదో ఒకచోట శూద్రుడు తన ధర్మం కాకున్నా తపస్సు చేస్తుంటాడు. కనుక సరైన చర్యలు తీసుకుంటే బాలుడు మళ్లీ బ్రతుకుతాడన్నాడు (వాల్మీకి రామాయణం, ఉత్తరకాండ, సర్గ - 74, శ్లోకాలు 25 నుండి 33).

ఆ మాటలు విన్న రాముడు పుష్పకవిమానంలో బయలుదేరి అన్నివైపులా వెతుకుతూ చివరికి దక్షిణదిశగా ప్రయాణించి శైవలపర్వత సమీపంలో తీవ్రంగా తపస్సు చేస్తున్న ఒక తాపసిని చూసి, అతన్ని సమీపించి "ఓ సువ్రతా! నీవు ధన్యుడవు. నీవు ఏ జాతివాడవు? నీ శక్తిసామర్థ్యాలు దృఢమైనవి. కుతూహలం కొద్దీ నిన్ను అడుగుతున్నా. నేను దశరథుని కుమారుడను. నా పేరు రాముడు. నీవు ఇంత గొప్పతపస్సును ఎందుకోసం చేస్తున్నావు? స్వర్గలాభం కోసమా లేక ఇంకేమన్నానా? నేను తెలుసుకోవాలనుకుంటున్నా. నీకు శుభమగుగాక. నీవు బ్రాహ్మణుడవా, క్షత్రియుడవా, వైశ్యుడవా లేక శూద్రుడవా? నిజంచెప్పు" అని అన్నాడు (వాల్మీకి రామాయణం, ఉత్తరకాండ, సర్గ - 75, శ్లోకాలు - 13 నుండి 18).

అప్పుడు ఆ తాపసి "రామా! నేను శూద్రజాతిలో జన్మించాను. నా పేరు శంబుకుడు. ఈ శరీరంతోనే దివ్యత్వాన్ని పొందాలనుకుంటున్నాను. రామా! నేను దేవలోకాన్ని జయించదలచి ఈ ఉగ్రమైన తపస్సు చేస్తున్నా." అన్నాడు. శంబుకుడు అలా మాట్లాడుతుండగానే రాముడు ఒరనుండి మిరమిట్లు గొలిపే ఖడ్గాన్ని తీసి అతని శిరస్సును ఖండించాడు (వాల్మీకి రామాయణం, ఉత్తరకాండ, సర్గ - 76, శ్లోకాలు - 1 నుండి 4).

ఈ కథలో రాముడు శంబుకుణ్ణి చంపడం తప్పని కొందరు, అలాగే ఇది కల్పితమని, ప్రక్షిప్తమని అనేవాళ్ళు ఇంకొందరు. ఇలాంటివి ప్రస్తుత దృక్కోణంతో చూస్తే పలుసందేహాలను కలిగిస్తాయి. రాముడు అలా ప్రవర్తించడంవల్ల శంబుకునికి కలిగిన ప్రయోజనమేమిటన్నది శాస్త్రదృష్టిపరంగా పరిశీలిద్దాం.

కృత, త్రేత, ద్వాపర మరియు కలి అని నాలుగు యుగాలని, ఒక్కో యుగానికి దాని ధర్మాలుంటాయని శాస్త్రవచనం. కృతయుగధర్మాలు వేరు, త్రేతాయుగధర్మాలు

వేరు, ద్వాపరయుగధర్మాలు వేరు మరియు కలియుగధర్మాలు వేరు. ఒక యుగానికి నిర్దేశించబడిన ధర్మాలతో ఆ యుగానికి సంబంధించిన సంఘటనలను మాత్రమే చూడాలి. ఇంకో యుగంలో జరిగిన సంఘటనలను చూస్తే కొన్ని తప్పనిపించవచ్చు. కనుక ఆ ప్రత్యేక యుగధర్మాల ప్రకారమే ఆ ప్రత్యేకయుగంలో జరిగిన సంఘటనలను చూడడం కూడ ధర్మమే. శంబుక వృత్తాంతం జరిగింది 24వ మహాయుగంలోని త్రేతాయుగం అయిపోయి ద్వాపర యుగారంభంలో. మనం ఉన్నది 28వ మహాయుగంలోని కలియుగ ప్రారంభంలో. కలియుగధర్మాల ప్రకారం కృత, త్రేత, ద్వాపర యుగాల విషయాలను చూస్తే, కొన్ని తప్పనిపించవచ్చు. కనుక ఏయే యుగాలకు సంబంధించిన విషయాలు ఆయా యుగనియమాల ప్రకారమే పరిగణనలోకి తీసుకోవాలి.

రామునికి ధర్మం ముఖ్యం. ధర్మానికి విరుద్ధంగా ఎవరు ప్రవర్తించినా రాముడు అలాంటివారెవరినీ ఉపేక్షించలేదు అన్న విషయం రామాయణం మొత్తంలో కనిపిస్తుంది. ఉదాహరణకు, రావణుడు ధర్మంతప్పి రామునిభార్య సీతను ఎత్తుకెళ్ళాడు కనుక రాముడు అతణ్ణి శిక్షించాడు. అలాగే తాను కాలపురుషునితో ఏకాంతంగా మాట్లాడుతున్నప్పుడు నియమధర్మానికి విరుద్ధంగా లక్ష్మణుడు వారు ఉన్న ప్రదేశానికి వచ్చాడు కనుక సొంత తమ్ముడైనా రాముడు అతణ్ణి పరిత్యజించాడు. (వాల్మీకి రామాయణం, ఉత్తరకాండ, సర్గ – 106)

ఇక శంబుకుడు, తాను మహాతపస్సు చేస్తున్నది ఈ శరీరంతోనే స్వర్గాన్ని జయించడానికి అన్నాడు. స్వర్గాన్ని జయించడం అంటే పరోక్షంగా స్వర్గసుఖాలను కోరుకోవడం. ఇక్కడే అసలు విషయం ఉన్నది. శంబుకుడు మహాతపస్వి. అతడు చేసిన తీవ్రమైన తపస్సుకు మోక్షమే వస్తుంది. కానీ అతడు కోరుకునేది అశాశ్వతమైన స్వర్గసుఖాలను. చేసుకున్న పుణ్యంకొద్ది స్వర్గభోగాలు లభిస్తాయి. కానీ, "క్షీణే పుణ్యే మర్త్యలోకం విశంతి" అన్న శాస్త్రవాక్యం ప్రకారం ఒకసారి స్వర్గంలో పుణ్యాలు ఖర్చయిపోతే మళ్లీ ఈ భూమి మీద జన్మించాల్సిందే, మళ్ళీ పుణ్యంకోసం ప్రాకులాడాల్సిందే. ఈ విషయం శంబుకునికి తెలియకపోవచ్చు. తెలిస్తే స్వర్గానందాన్ని కాక మోక్షాన్ని తద్వారా బ్రహ్మానందాన్ని కోరుకునేవాడు. కానీ భగవదవతారమైన రామునికి మానవజన్మ లక్ష్యం 'మోక్షం పొందే ప్రయత్నం చేయడం' అని తెలుసు. కనుకనే శంబుకుడు చేసిన తపస్సుకు అతడికి శాశ్వతానందాన్నిచ్చే పరబ్రహ్మసాన్నిధ్యం ఇవ్వాలి కానీ అశాశ్వతానందాన్నిచ్చే స్వర్గసుఖం కాదు అని గ్రహించి శంబుకుణ్ణి వధించడం పేరిట పరబ్రహ్మసాన్నిధ్యాన్ని ప్రసాదించాడు. ఎందుకంటే భగవంతుడు కర్మఫలదాత. ప్రాణులు చేసుకున్న కర్మల ఆధారంగా వాటికి ఫలాలనిస్తాడు.

అలాంటప్పుడు శంబుకుణ్ణి వధించకుండా మోక్షాన్ని ఇవ్వవచ్చు కదా? అన్న ప్రశ్న రావచ్చు.

ఇక్కడ రాముడు రెండుకోణాల్లో న్యాయంచేయాల్సి ఉన్నది. 1) యుగధర్మ సంబంధమైన న్యాయం చేయడం మరియు 2) శంబుకుని మహాతపస్సును పరిగణనలోకి తీసుకొని అతనికి న్యాయం చేయడం. మోక్షమైనా, స్వర్గసుఖమైనా పాంచభౌతికశరీరంతో పొందడమన్నది దుర్లభం కనుక శంబుకుడు తన దేహాన్ని వదిలేయక తప్పదు. యుగధర్మానికి విరుద్ధంగా మహాతపస్సు చేసి

తద్వారా ఇతరులకు ఇబ్బంది కలిగించాడు కనుక అతనికి రాముడు మరణదండన విధించి ఇంకొకరి చేత అమలు చేయించవచ్చు. కానీ స్వయంగా తన ఖడ్గంతో అతన్ని సంహరించి తద్వారా మోక్షం ఇచ్చాడు. ఇక్కడ శంబుకుణ్ణి సంహరించడం అన్నది అతడు యుగధర్మానికి విరుద్ధంగా ప్రవర్తించినందుకు వేసిన శిక్ష. భవిష్యత్తులో ఇతరులు అలా ధర్మవిరుద్ధంగా ప్రవర్తించకుండా ఒక హెచ్చరికగా ఇది యుగాధర్మానికి చేసిన న్యాయం. భగవంతుని చేతిలో మరణం మోక్షకారకం. కనుక శంబుకుణ్ణి స్వయంగా సంహరించి అతనికి శాశ్వత బ్రహ్మానందాన్నిచ్చి అతని మహాతపస్సుకు న్యాయం చేసాడు.

మరో ప్రశ్న ఏంటంటే స్వర్గానందం గొప్పదా లేక బ్రహ్మానందం గొప్పదా?

దీనికి సమాధానం - స్వర్గప్రాప్తి వల్ల పొందే ఆనందం కంటే బ్రహ్మానందమే గొప్పది. తైత్తిరీయోపనిషత్తు, బ్రహ్మానందవల్లి, అనువాకం-8, మానవానందం, స్వర్గానందం మరియు బ్రహ్మానందంలోని అంతరాలను ఇలా తెలియజేస్తున్నది:

ఒక యువకుడు తన జీవితపు గొప్పదశలో ఉన్నాడు, మంచివాడు, విద్యావంతుడు, సాహసి, భలిష్ఠుడు, శక్తివంతుడు, ఈ జగత్తూ, దానిలోని సంపద మొత్తం అతనికి చెందుతుంది. అలాంటప్పుడు పొందే ఆనందం ఒక "మానవానందం" అవుతుంది. 100 ఇలాంటి మానవానందాలు మనుష్య గంధర్వుల ఒక ఆనందం అవుతుంది. 100 మనుష్య గంధర్వానందాలు ఒక దేవగంధర్వానందం అవుతుంది. 100 దేవగంధర్వానందాలు ఒక పితరుల ఆనందం అవుతుంది. 100 పితరుల ఆనందాలు స్వర్గంలో ఉండే దేవతల ఒక ఆనందం అవుతుంది. 100 స్వర్గదేవతల ఆనందాలు కర్మదేవతల ఒక ఆనందం అవుతుంది. 100 కర్మదేవతల ఆనందాలు దేవతల ఒక ఆనందం అవుతుంది. 100 దేవతల ఆనందాలు ఇంద్రుని ఒక ఆనందం అవుతుంది. 100 ఇంద్రుని ఆనందాలు బృహస్పతి ఒక ఆనందం అవుతుంది. 100 బృహస్పతి ఆనందాలు ప్రజాపతికి ఒక్క ఆనందం అవుతుంది. 100 ప్రజాపతి ఆనందాలు బ్రహ్మకు ఒక ఆనందం అవుతుంది.

ఈ లెఖ్ఖన స్వర్గంలో పొందే ఆనందం 1 పక్కన 8 సున్నాలంత మానవానందం, అది కూడ అశాశ్వతం. మరి బ్రహ్మానందమంటే 1 పక్కన 20 సున్నాలంత గొప్ప మానవానందం అనవచ్చు. ఒక్క మాటలో చెప్పాలంటే, ఈ బ్రహ్మానందం వర్ణనాతీతం మరియు శాశ్వతం.

మరో ప్రశ్న ఏంటంటే, శబరి కూడా శంబుకుడిలాగా తపస్సుచేసి తద్వారా మోక్షాన్ని పొందింది కదా? శబరి విషయంలో లేని దోషం శంబుకుని విషయంలో ఎలా?

దీనికి సమాధానం: మతంగమహర్షి శిష్యులు శబరికి గురువులు. వారి అనుజ్ఞతో మరియు ఆధ్వర్యవంలో ఆమె తపస్సు మరియు మహర్షులకు పరిచర్యలు చేసింది. అందువల్ల ఎవరికి ఏ ఇబ్బంది కలగలేదు. పైపెచ్చు ఆమె తన తపస్సుకు తగ్గట్టుగా పరంధామాన్ని కోరుకుంది. రాముడు ఆమెకు పరంధామాన్ని ప్రసాదించాడు. (గురువుల మార్గనిర్దేశనంలో ఉన్న శిష్యులవల్ల సాధారణంగ ఇతరులకు ఇబ్బందులు రావు. ఒకవేళ వస్తే వాటిని గురువులు పరిష్కరించగలరు.) కానీ శంబుకుడు ఎవరి అనుమతి గాని మార్గనిర్దేశనం గానీ లేకుండా స్వంతంగా

తపస్సు చేసాడు. దానివల్ల పుట్టిన మహాశక్తి లోకంలో ఇతరులకు ఇబ్బంది కలిగించింది. పైపెచ్చు శంబుకుడు అశాశ్వతమైన దేవలోకాన్ని కోరుకున్నప్పటికీ రాముడు మాత్రం అతని మహాతపస్సుకు తగ్గట్టుగా శాశ్వతమైన పరంధామాన్నిచ్చాడు.

"రామో విగ్రహవాన్ ధర్మః" అని కీర్తింపబడిన రాముని కంటే గొప్ప న్యాయనిర్ణేతలం మనం ఎన్నటికీ కాలేమన్నది సత్యం. అలాగే, రాముణ్ణి తప్పుపట్టేస్థాయిలో ఉన్న జ్ఞానసంపన్నులమూ మనం కాదు కదా? రాముడు శంబుకుణ్ణి శిక్షించిన తర్వాత దేవతలు రాముణ్ణి మెచ్చుకొని, "స్వర్గభాక్ న హి శూద్రోఽయం త్వత్కృతే రఘునందన" అంటే "రఘునందనా! నీ పనివల్ల (నీవు శిక్షించడం వల్ల) ఈ శూద్రుడు స్వర్గాన్ని పొందలేడు (మోక్షాన్ని పొందుతాడు)" అని ప్రశంసించి వరం కూడా తీసుకోమన్నారు (వాల్మీకి రామాయణం, ఉత్తరకాండ, సర్గ - 76, శ్లోకం - 8). ఒకవేళ శంబుకుణ్ణి శిక్షించడంలో రాముని తప్పుంటే దేవతలు ఆయనను ఎందుకు సమర్థించి మెచ్చుకుంటారు? ఆలోచించాల్సిన విషయమే కదా!

భగవంతుని సృష్టిలో ప్రాణులన్నింటికి ప్రత్యక్షంగానో పరోక్షంగానో సంబంధం ఉంటుంది. ప్రతీ ప్రాణీ తన ధర్మాన్ని అనుసరించాల్సిందే. అలా లేనప్పుడు ఏర్పడ్డ అధర్మప్రభావం ఇతర ప్రాణుల మీద ప్రత్యక్షంగానో పరోక్షంగానో ఏదో ఒక స్థాయిలో ఉండి తీరుతుంది. నమ్మినా నమ్మకున్నా ఇది వాస్తవం.

అలాగే అందరు ప్రజలు, ఆయా యుగాల్లో తమ తమ వర్ణాశ్రమధర్మాల ప్రకారం చేసే తపస్సులు, యజ్ఞాలు, పూజలు, రక్షణాది కార్యక్రమాలు, వ్యాపారాలు, వ్యవసాయాలు మొదలైనవాటి ఫలితాలు అన్ని కూడా వాళ్ళకు మాత్రమే చెందవు, సమస్త ప్రాణికోటికి వాటివాటి (వివిధ) శాతాల్లో (percentages) వెళ్లిపోతాయి. ఏ యుగమైనా ఏ కాలమైనా ఇదే నిజం.

అన్ని వర్ణాలూ భగవంతుని దృష్టిలో సమానమే. అలాగే వర్ణాలకు అతీతంగా పాంచభౌతికమైన మానవజన్మలు భగవదనుగ్రహాన్ని కలిగించే పనులు చేసే సాధనాలు మాత్రమే.

శంబుకునికథలో మనం గ్రహించాల్సిన విషయం ఏంటంటే, భగవంతుడనేవాడు యుగధర్మన్యాయం చేయాలి, అలాగే ప్రాణులకర్మలకు తగిన ఫలాన్నీ ఇవ్వాలి. శంబుకుని వధించడం ద్వారా రాముడు యుగధర్మాన్ని నిర్వహిస్తూ, మహాతపస్సు చేసినందుకు ఫలంగా శంబుకునికి స్వర్గం కంటే ఉన్నతమైన మోక్షాన్నిచ్చి అనుగ్రహించాడు.

సామాన్యంగా చూస్తే, శంబుకవధ పైకి కనిపిస్తుంది. కానీ సూక్ష్మంగా చూస్తే శంబుకుడు కోరుకున్న అశాశ్వత సుఖాన్నిచ్చే స్వర్గాన్నికాక శాశ్వతానందాన్నిచ్చే బ్రహ్మలోకప్రాప్తిని ఆ గొప్ప తపస్వికి రాముడు అనుగ్రహించాడు.

పాలకుల కార్యనిర్వహణ (Administration) లో అన్ని విషయాలు విడమరచి చెప్పరు, అలాగే అందరికీ అర్థంకావు కూడా. ఆయా విషయాలకు సంబంధించిన నిపుణులకు మాత్రమే అందులో ధర్మసూక్ష్మం కనిపిస్తుంది, అర్థమౌతుంది. కనుకనే వాల్మీకిమహర్షి ఈ వృత్తాంతాన్ని రామాయణంలో ఉంచాడు అనే భావించాలి.

రామాయణం ఇతిహాసం, మహాకావ్యమేకాక "ధర్మశాస్త్రం" కూడా అన్న విషయం మరిచిపోవద్దు. కనుకనే రామాయణాన్ని స్థూలంగా సీతారాముల చరిత్రగ చదవడమేకాక సూక్ష్మంగా అందులోని ధర్మవివేచన కూడా చేయాలి. అప్పుడే పుణ్యం పురుషార్థం కూడా లభిస్తాయి.

వాల్మీకి రామాయణాన్ని చదువుదాం - వాస్తవ చరిత్రను తెలుసుకుందాం.

**ఉపయుక్త గ్రంథసూచి**


1. మహాకవి శ్రీవాల్మీకి మహర్షి విరచిత శ్రీమద్రామాయణము - యుద్ధకాండము- ఉత్తరకాండము - గీతాప్రెస్, గోరఖ్ పూర్.
2. తైత్తిరీయోపనిషత్తు, బ్రహ్మానందవల్లి, అనువాకం - 8.
3. పరాశరస్మృతి, ప్రథమోఽధ్యాయః.
4. భగవద్గీత, 9వ అధ్యాయం - రాజవిద్యారాజగుహ్యయోగం.


- హరి: ఓమ్ -

- ఓం తత్సత్ -

'వాల్మీకి రామాయణాన్ని చదువుదాం - వాస్తవ చరిత్రను తెలుసుకుందాం!'

## About the Author



**Dr. Indaram Srinivas Rao**, M.A., Ph.D. is a renowned scholar in Indology, Sanskrit, and Indian philosophy. With a deep passion for preserving India's ancient intellectual heritage, he has been dedicated to research since 2004. Dr. Rao holds an M.A. degree in Sanskrit from Osmania University, Hyderabad, and a Ph.D. from Sri Chandrasekharendra Saraswathi Viswa Mahavidyalaya, Kanchipuram, focusing on a "Comparative study of Bhartrihari and Vemana'. His key research interests include Bharadwaja's Vaimanika Shastra, the Vignyana Shatakam of Bhartrihari, and fundamental aspects of the Ramayana and Mahabharata. Dr. Rao is the founder of Indology and Sanskrit Research and the website http://acharyaonline.com, which serves as a resource for Indian culture and tradition. He has been featured by BBC World and ETV, and his work has appeared in various national and international magazines. Dr. Rao also translated the Malayalam philosopher Poonthanam's Gnyanappana into Telugu. He has presented papers at several prestigious seminars and has made significant contributions to the field of Sanskrit and Indian philosophy. Contact: +91 95501 22288 | indaramsrinu@gmail.com

# నవగ్రహ దోష నివారిణి - శ్రీ ఆదిశంకరాచార్య విరచిత సౌందర్యలహరి

## [Remedy for Navagraha Afflictions - Soundarya Lahari, Composed by Sri Adi Shankaracharya]

**Thatavarthi Rajeswari**

Astrologer and Counselor, Visakhapatnam

**తటవర్తి రాజేశ్వరి**

జ్యోతిష్యం మరియు సలహాదారు, విశాఖపట్నం

rajeswariachyut@gmail.com

### Abstract

Culture is inseparable from history, for the passage of time transforms every event into a part of our collective memory. We offer salutations to the Lord of Time with the invocation "*Kālaya Tasmai Namaḥ*" from Bhartrhari's Subhāṣita Trishatī. In Vedic astrology, the past is associated with ancestral forces; the ninth house in the Kālapuruṣa Chakra signifies the father, while the fifth house represents progeny. Kālidāsa beautifully affirms in Raghuvaṃśa that marriage finds its fulfillment in the blessing of children, for offspring secure the continuity of our future.

In the 75th verse of Saundarya Lahari— "*Tava stanyaṃ manye … kamanīyaḥ kavayitā*"— Śrī Ādi Śaṅkara reveals the path of selfless surrender, illustrating the sweetness of poetry and the role of prior merit through the episode of Manmatha. Soundarya Lahari stands not only as a sacred text for Śrīvidyopāsana but also as a poetic masterpiece believed to alleviate the afflictions caused by the Navagrahas, offering a remedy that transcends astrology.

We bow with reverence to Śrī Ādi Śaṅkara, the Jagadguru, who gifted this divine kāvya to Bhāratavarṣa. The true repayment of our debt to this great sage lies in reciting, preserving, and propagating his Vedanta teachings and devotional hymns. With devotion, I seek the blessings of Śrī Mātā to safeguard and uphold our cherished Indian culture.

## సంక్షిప్తరూపం

సంస్కృతి సూచించేది చరిత్ర. గడచిన విషయం అంతా చరిత్రగా, భూతకాలంగానూ సమయం మారుస్తుంది. అటువంటి సమయానికి అధిపతి అయిన కాల పురుషునికి నమస్కారం - కాలాయ తస్మై నమః (భర్తృహరి సుభాషిత త్రిశతి). భూతకాలంలో పిత్రు దేవతలు కొలువై ఉంటారు అని వేద జ్యోతిష్యం తెలియచేస్తుంది. కాల పురుష చక్రంలో నవమ స్థానం తండ్రిని, పంచమ స్థానం

సంతానమును సూచిస్తుంది. మహాకవి కాళిదాసు రఘువంశంలో **'ప్రజాయై గృహమేధినామ్'** అంటూ వివాహం చేసుకునేది సంతానం కోసం అని, అతి పవిత్రమైన విధి సంతానం పొందడం అని స్పష్టంగా తెలియజేశారు. సంతానం పొందడం అనేది మన భవిష్యత్తును సూచిస్తుంది.

నిరహంకారమైన సంపూర్ణ సమర్పణ ఏ విధముగా చేయాలనేది శ్రీ ఆదిశంకరులు సౌందర్యలహరిలో **'తవ స్తన్యం మన్యే ధరణిధరకన్యే హృదయతః...కమనీయః కవయతా'** అను 75వ శ్లోకంలో హృదయం నుండి పాల సముద్రము లాగా స్వచ్ఛమైన భాషను పొంగిపొరలి జేసే ఆ హిమగిరిసుత చనుబాలను త్రాగిన బాలుడగుటచే తాను ఇంపగు కవిత్వాన్ని పంచారని వివరించారు. జన్మ సిద్ధాంతం, కర్మ సిద్ధాంతం పూర్వ పుణ్య మహిమ జ్యోతిషశాస్త్రపరముగా ఏ విధముగా ఉంటాయి అనేది మన్మధుని వృత్తాంతములో వివరిస్తారు. సమాజ హితమైన దాంపత్యము గురించి, అమ్మతనంలో ఉండే కమ్మదనం గురించి సాక్షాత్ అదిదంపతులనే ఉదాహరించారు.

సౌందర్యలహరి కేవలం శ్రీవిద్యోపాసనతో కూడిన స్తోత్రరాజమే కాకుండా నవగ్రహముల బాధలను తొలగించగలిగే మహిమాన్వితమైన కావ్యం. జ్యోతిషశాస్త్ర పరముగా నివారణ చూపించే వేదవిజ్ఞానం. అంత గొప్పకావ్యాన్ని భారతీయులకు అందించిన సాక్షాత్ శివస్వరూపులు, జగద్గురువులు శ్రీ ఆదిశంకరులకు మనసారా నమస్కరిస్తూ ఆ ఋషి ఋణం మనం ఏ విధంగానైనా తీర్చుకోవడానికి మార్గం ఒక్కటే. అది ఆయన వ్రాసిన వేదాంత, భక్తి కావ్యాలను నిరంతరం పారాయణం చేయడం మరియు తర్వాత తరాలకు అందించడం. మన భారతీయ సంస్కృతి వారసత్వ సంపద వలెనె రక్షించుకోవడానికి శ్రీ మాత అనుగ్రహం కోసం ప్రార్థిస్తున్నాను.

**ముఖ్యపదములు:** సౌందర్యలహరి; జ్యోతిషశాస్త్రము; నవగ్రహములు; నివారణలు

## ఉపోద్ఘాతం

శ్రీ ఆదిశంకరాచార్య విరచితం సౌందర్యలహరి శివ శక్తుల ఐక్యతా రూపం శ్రీవిద్యా స్వరూపము. వరత్రా సత్రాణ స్ఫటిక ఘుటికాపుస్తకకరాం - చతుర్బాహు సమన్విత శక్తిమయమైన అరుణ రూపం. మను విద్యా చంద్ర విద్యా అనబడు శ్రీవిద్యా సంప్రదాయములతో హ్రీంకారరూపిణిగా స్తుతించబడుచున్నది. పరా పశ్యంతీ మధ్యమా వైఖరీ అనబడు వేద శబ్ద స్వరూపమైన వాగ్భవ, కామరాజ మరియు శక్తి కూటములు శ్రీమాత నుండి ఆవిర్భవించినవే. శ్రీమాత పంచకోశాంతర స్థిత భగవతి అత్యంత సూక్ష్మ స్వరూపిణి. ఆమెకు అనుసంధానమయ్యే మార్గం సరళంగా ఉండాలి.

వేదములు మన సంస్కృత వాఙ్మయమున అత్యంత మౌలికమైనవి. శాక్తేయము, వైష్ణవము, శైవము, ద్వైతము, అద్వైతము, విశిష్టాద్వైతము మొదలైన వివిధ తత్వములు వేద ప్రామాణికమైనవి. వేదప్రభావం ఒక మతానికి మాత్రమే పరిమితం కాదు. సామాజికహితాన్ని కోరిన భారతీయ మూలాలు మన వేదాలు. చతుర్వేదముల యొక్క అర్థ వివరణ తెలియపరిచేవి వేదాంగాలు లేదా

షడంగాలు. 1) శిక్ష 2) వ్యాకరణము 3) ఛందస్సు 4) నిరుక్తము 5) జ్యోతిష్యము 6) కల్పము అనగా మానవుని యొక్క నిత్య జీవన కార్యాలన్నీ వేదాలతో ముడిపడి ఉన్నాయి అంటే అతిశయోక్తి కాదు. కాలపురుషుని ఆజ్ఞకు లోబడి సూర్య చంద్రాది నవగ్రహములు, కృత్తికాది 27 నక్షత్రములు మనపై ప్రభావం చూపిస్తాయి. మనం ఆచరించాల్సిన పనులు సమయమునకు లోబడి లేదా సమయానుకూలంగా ఎప్పుడు, ఏ విధంగా చేయాలని నిర్ణయం తీసుకోవడానికి వేదాంగములలో ఒకటైన జ్యోతిషం మార్గదర్శకత్వం చేస్తుంది.

అన్నమయకోశం మరియు మనోమయకోశం అని పిలువబడే భౌతికమైన శరీరం స్థూలంగా, మానసిక శరీరం సూక్ష్మమైనది గాను వుంటాయి. శక్తి నిచ్చే ప్రాణమయకోశం మరింత సూక్ష్మమైనది. ఇవి మూడు కర్మ సంబంధితమైనవి. వీటితో విజ్ఞానమయకోశం అభౌతికమైన ఆనందమయకోశమునకు అనుసంధానం చేస్తుంది. మన సంస్కృత వాఙ్మయం లో ప్రస్తావించబడిన పునర్జన్మ, కర్మ సిద్ధాంతం ఈ పంచకోశములపై ఆధారపడి ఉన్నది. భౌతికమైన స్థూలశరీరం పోయినా మానసిక, ప్రాణశరీరాలు జాతకుని యొక్క ప్రారబ్ద కర్మ అనుసరించి వేరొక జన్మను పొందుతారు. అది పూర్తిగా వ్యక్తిగతమైనది.

పంచభూతాలు, పంచ భావావేశాలు, పంచ భౌతిక గుణాలు, పంచకార్యసాధనాలు, మనస్సు, అహంకారం, మూల ప్రకృతి మొదలైన 24 జడ తత్వాలు. తపోధనుడు జడ రూపుడు శివునిలో నిత్యమూ బుద్ధి, అహంకారం, చిత్తం కన్నా అంతఃకరణము మేల్కొనే ఉంటుంది. శ్రీదేవి హరునిలో కదలికను తెచ్చి క్రియా శక్తి. సృష్టి కోసం ఏకాంతమున హెచ్చరిస్తూ ఉంటుంది. అందుకే ఆమె శ్రీ చక్రసంచారిణి. సర్వవ్యాధి ప్రశమనీ అని ఆపదల యందు నివారణ చూపించే మహత్తు గల దహరాకాశ రూపిణి. త్రిగుణములు అయిన ఇచ్ఛాశక్తి జ్ఞానశక్తి క్రియాశక్తి స్వరూపం అమ్మ శ్రీ మాతృ విరాట్ రూపం.

కాలమునకు సంకేతములు హంసలు. తమ నడకల బెడగులు శ్రీమాతకు నేర్పి మన శ్వాసగా మారాయి. శ్రీదేవి అందెలసవ్వడిలో శ్రీవిద్యను నేర్చుకున్నాయి. త్రిగుణములు, పంచభూతములు, పంచతన్మాత్రలు ఈ మహా కాలము నుండి ఉద్భవించాయి. త్రిగుణములు గాయత్రీ మంత్రమును, 27 నక్షత్రములు, నవగ్రహముల ను సూచిస్తాయి . ప్రకృతిలోని సృష్టి సమస్తం 27 గుణ భాగాలుగా విభజించబడి ఉన్నది. పంచభూతములు మానవుని శరీర రూపంలో మనసుతో కలిపి షట్ చక్రములలో ఉన్నాయి. శ్వాస రూపముతో హంస ద్వయం మానవునిలో ఉంటుంది. రూప, నామ, అధిష్టాన, అవస్థాన, అనుష్ఠానములు అనే పంచ సామ్యములతో శివశక్తులు సహస్రారమున నాదబిందువుగా కొలువై ఉంటారు. జ్ఞాన వైరాగ్యం ఐశ్వర్యం సత్యము క్షమ ధృతిః, స్రష్టృత్వం, ఆత్మ సంబంధం, అధిష్ఠాతృత్వం గలవాడు నవాత్మకు డైన శివుడు. అమ్మవారిని దర్శించాలి అంటే స్వామి వారి సాయుజ్యము పొందగలిగి ఉండాలి అంటారు శ్రీ శంకరులు.

సౌందర్యలహరిలో మొదటి 41 శ్లోకాలు పరమేశ్వర ప్రసాదం అనియు ఆత్మనందమైన మోక్ష సాధన లక్ష్యం ఆనందలహరి అని అంటారు. శక్తి స్వరూప వైభవం, శివశక్తులకు అభేద్యం, అమ్మవారి క్రీగంటి చూపు మహిమ,

శ్రీమాత పాదముల మహిమ, 11వ శ్లోకంలో పరాశక్తి నిలయం శ్రీ చక్రం, షట్చక్ర సాధన, తురీయము, సారస్వత ప్రయోగం, 32వ శ్లోకం లో అతి గోప్యంగా వున్న పంచదశీ మంత్రము, కాదివిద్య, హాదివిద్య, అమ్మవారి యొక్క పాతివ్రత్య మహిమ మరియు అఖిల లోకముల సృష్టికి కారణమైన వారు పార్వతీ పరమేశ్వరులు. వారే సకల భువనములకు తల్లిదండ్రులు అనియు మరియు మానవ దేహమును శ్రీ చక్రముగా భావన చేస్తూ చేసే షట్చక్ర ధ్యాన సాధనలో కుండలినీ శక్తి ప్రవాహం ఆరోహణ అవరోహణలు కాలపురుష చక్రంలోని భ- వలయాన్ని శ్రీ ఆదిశంకరులు ఆనందలహరిలో నిరూపణ చేస్తారు. ఈ శ్లోకములు దేవీ తత్త్వ రహస్యమును స్పష్ట పరుస్తున్నాయి. వివిధ శ్లోకములలో మంత్రశక్తితో నవగ్రహములు వాటి ప్రభావములు అనుసంధానించబడి ఉంటాయి. కనుక గ్రహముల అనుకూలతకు ఈ శ్లోకములు పారాయణం చేయడం ఉపకరిస్తుంది.

## వివరణ

సౌందర్యం.. అన్న మాటకు అర్థం బాహ్యంలో శరీరంలో ప్రకాశించే అందం కాదు. అది ఈవేళ ఉంటుంది. ఒక దుర్ఘటన జరిగితే పోతుంది. అందుకే '**మా కురు ధనజన యవ్వన గర్వం హరతి నిమేషాత్ కాలః సర్వమ్ మాయామయమిదమఖిలం హిత్వా బ్రహ్మపదం త్వం ప్రవిశ విదిత్వా**' అని అంటారు శంకర భగవత్పాదులు. అమ్మది అందం కాదు...సౌందర్యం. శ్రీ మాత సౌందర్యం వర్ణించడం అంటే ఆమెను హిమవంతుని కుమార్తెగా, శివయువతి పార్వతిగా, జనని శ్రీమాతగా భావన చేయడం. ప్రతి శ్లోకమున ప్రత్యేకించబడిన సంబోధన గ్రహించి ఆ భావార్థము గ్రహించిన నాడు అలౌకిక అమృత భావన మనలో కదులుతుంది. మన భరత భూమిలో జన్మించిన శ్రీ శంకరులు స్త్రీమూర్తికి ఇచ్చిన గౌరవం అందరికీ ఆదర్శనీయం. వందనీయం.

సౌందర్యలహరి ఆవిర్భావం పై భిన్న అభిప్రాయాలున్నవి. శ్రీ శంకరుని గురుపరంపరలో వారి పరమాచార్యులు శ్రీ గౌడపాదుల వారు అనగా శ్రీ గోవిందపాదుల గురువుగారు రచించిన సుభగోదయము, శుభమైన ఆనందమును వివరిస్తున్నది. దానినే శ్రీ శంకరులు సౌందర్యలహరిగా శ్రీకాళహస్తి మహాక్షేత్రమున మరింత విపులీకరించారు అని ప్రతీతి. అదేవిధంగా శ్రీకాళహస్తి నుండి ఆదిశంకరుడు ఒకమారు స్వయంగా కైలాసం వెళ్ళారనీ, అక్కడ వ్రాసి ఉన్న శ్లోకములను చదువుతుండగా వినాయకుడు లేదా నంది దానిని క్రింది నుండి చెరిపేశాడనీ అంటారు. ఎందుకంటే, అత్యంత రహస్యమైన శ్రీ విద్య అందులో ఉన్నదని, అది పాపపుణ్యములతో జనన మరణ చక్రంలో పరిభ్రమించే నరులకు అందరానిదని అంటారు. అందువలన శంకరులు మొదటి 41 శ్లోకాలు మాత్రమే పూర్తిపాఠం పొందగలిగారు. వాటికి తోడు మరొక 59 శ్లోకాలు పరమేశ్వరానుగ్రహముతో ఆదిశంకరాచార్య రచించారు. ఆ వంద శ్లోకాలు కలిపి సౌందర్యలహరిగా ప్రసిద్ధమయ్యాయి. ఇంకా ఆ శ్లోకములు స్వయంగా శివుడే అమ్మవారి చేత ప్రేరింపబడి శంకరులకు ప్రసాదించారు అనీ, నంది కొన్ని భాగాలు విసిరివేయగా, శివపార్వతుల అనుగ్రహం వలన శంకరులు శేషభాగం రచించారని కూడా అంటారు. ఏదేమైనా శ్రీ ఆదిశంకరుల సౌందర్యలహరి మన జీవనమునకు అధానభూతమైనది. ఇందులో 1-41

శ్లోకములను గల ప్రథమ భాగం ఆనందలహరి అని, 42-100 శ్లోకములు గల ద్వితీయ భాగం సౌందర్య లహరి అనియు అంటారు. లొల్ల లక్ష్మీ ధరుడు, కామేశ్వర సూరి మొదలగు ప్రసిద్ధమైన పండితులు వ్యాఖ్యలు అందించారు. సౌందర్యలహరి లోని శ్లోకములన్నియు శిఖరిణీ వృత్తములో ఉండును. చాలా మంది ఆనందలహరికి చక్కని వ్యాఖ్యలు అందించారు కానీ, సౌందర్యలహరి వ్యాఖ్య సాక్షాత్తు అపర శివ స్వరూపం శ్రీ శంకరులకి మాత్రమే సాధ్యమయినది.

అమ్మవారు శక్తిగా, మాతృమూర్తిగా, తుష్టిగా, కాంతిగా, శాంతిగా పలు రూపాలతో మనలను అనుగ్రహిస్తుంది అని దేవీభాగవతంలో అపరాజితా స్తోత్రంలో చెప్పారు. సౌందర్యలహరిలో 100 శ్లోకాలు అన్నియు కూడా విశేషమైన భావనలు కలిగి ఉంటాయి. అమ్మవారి పలు లక్షణ స్వభావాలను, నిగూఢంగా వున్న నవగ్రహ ప్రభావాలను, శ్రీ చక్ర వర్ణన, మాతృక రూప వర్ణన, షట్చక్ర సాధన మొదలగునవి తెలుసుకోవడం ముక్తికి సోపానం. సౌందర్యం అంటే కనులకు ఇంపైనది. తానూ అనుభవించాలి అనుకునేది. కానీ ఏమిటీ మనం అనుభవించేది? అశాశ్వతమును అనుభవిస్తున్నాము అనుకుంటున్నాము. సత్యమే సౌందర్యము. శాశ్వతమైన అనుభవం. ముక్తి అనగా సంపూర్ణమైన వలయము. వలయము చక్ర సూచన. కాల భ్రమణం. ఆ గమన ప్రవాహంలో పరిభ్రమించడమే సౌందర్యలహరి.

శ్రీ ఆదిశంకరుల శ్రీ విద్యా పరదేవత మోక్ష సంబంధిత. శివుని విమర్శా శక్తి. ఆతని అహంకార రూపం అయిన అమ్మకు ఉన్నది భావోద్వేగ బలం. మాతృమూర్తి పోషణ తో అవసరమైతే రక్షణ కూడా అనుగ్రహిస్తుంది. ఎక్కడా లేని విధంగా సౌందర్యలహరిలో శ్రీవిద్యోపాసకులగు సాధకులకు సముచితమైన స్థానం ఇవ్వబడింది. సమస్త చరాచర వస్తువుల్లోనూ తనను తాను దర్శించిన దార్శనికుడే నిజమైన సాధకుడు అనిపించుకుంటాడు. హృదయంలో దివ్యకాంతి మూలాన్ని ధ్యానించగలగాలి. అప్పుడు సాధకుడు ఈశ్వర వైభోగం కన్నా శ్రీ మాత చరణాలు శరణు కోరడం మిన్న అని తెలుసుకున్నవాడు అవుతారు అంటారు శ్రీ శంకరులు. అమ్మవారు సాయుజ్య ప్రదాయిని. ముకుంద బ్రహ్మేంద్ర స్ఫుట మకుట నీరాజితపదామం- శ్రీదేవి పాదాలకు అనునిత్యం విష్ణుమూర్తి, బ్రహ్మ దేవుడు, ఇంద్రుడు సాష్టాంగం చేస్తూ ఉంటే, వారి తలపై ధరించిన మణి కాంతులతో వెలిగిపోయే కిరీటాలు అమ్మ పాదాలకు మణి హారతి ఇస్తూ ఉంటాయి. శ్రీదేవి పాదములు ఆశ్రయించుకుని ఉన్నవారికి, ఆమె ఆశీర్వచన ప్రభావముచే సంచరించే నవగ్రహములు కూడా శుభ ఫలితాలను ఇస్తాయి.

## సౌందర్యలహరి – నవగ్రహములు

శ్రీ జగద్గురువులు మానవాళికి ప్రసాదించిన అద్భుత గ్రహదోష నివారిణి శ్రీ సౌందర్యలహరి. కేవలం ఆయా గ్రహ సంబంధిత శ్లోకములు నియమిత సంఖ్యలో పారాయణం చేయడం వలన గ్రహ పీడలు తొలగి అనుకూల ఫలితాలు పొందడం చాలా మందికి అనుభవం. ప్రత్యేకించి మొదటి తొమ్మిది శ్లోకములు కూడా వరుసగా సూర్యాది నవగ్రహముల అనుకూలతకు సంబంధించినవి కావడం విశేషం.

మొదటి శ్లోకము ఆరోగ్యప్రదాత, ఆత్మకారకుడు సూర్య గ్రహ అనుకూలత కొరకు నిర్దేశించబడింది.

**శివః శక్త్యా యు క్తో యది భవతి శక్తః ప్రభవితుం -న**
**చేదేవం దేవో న ఖలు కు శలః స్పం దితు మపి ।**
**అతస్త్వా మా రా ధ్యాం హరిహర విరిం చా దిభిరపి-**
**ప్రణం తుం స్తో తుం వా కథమకృ త పు ణ్యః ప్రభవతి** ॥ 1 ॥

ప్రత్యక్ష నారాయణుడు సూర్యభగవానుడు. ఆయన అనుగ్రహం ఉంటేనే ప్రాణశక్తి, ఆరోగ్యం సిద్ధిస్తుంది. అందుకు అమ్మవారి అనుజ్ఞ కావాలి. నవగ్రహాలలో ఆయురారోగ్య ఐశ్వర్యాభివృద్ధి కొరకు ఆదిత్యుని అనుగ్రహానికి 1వ శ్లోకం గురువుల ఉపదేశంతో భక్తి శ్రద్ధలతో పారాయణం చేయాలి. ఆకాశ తత్వాన్ని సూర్యుని తో పోల్చారు పరమాచార్యుల వారు. తత్వమసి ఉపదేశ వాక్కు, గురువు మాత్రమే చెప్పే రహస్య వాక్కు. శోక హరణం, మంగళకరమైన ప్రేమామృతం శివశక్తుల లక్షణం. వీరు మన ప్రాణంలోని ఉచ్వాస నిశ్వాసముల సంతులనం.

అన్ని వర్ణాలకు, వర్ణనలకు అతీతం అమ్మవారి పరతత్వము. ఆమెశక్తి సూర్యునిలో లేశ మాత్రం ఉండటం చేతనే ప్రాణదాత అయినాడు. సకల ప్రాణులకూ ప్రత్యక్ష దైవం తండ్రి తో సమానం తండ్రిని స్తుతిస్తేనే తల్లికి ఆనందం. అందుకే ఈ ప్రథమ శ్లోకం సూర్య అనుగ్రహాన్ని అందిస్తుంది. సర్వ మంగళ స్వరూపం. కరుణా సముద్ర. సకల లోక నాయకి. మాయాతీత, రోగములను పోగొట్టే అరుణ వర్ణము కలది అమ్మ. రెప్పపాటు నిశ్చలం అయితే రక్షణ, రెప్ప వేస్తె లయము. విశ్వ సాక్షిణి. భాను మండల మధ్యస్థా -సూర్యకోటి సమప్రభా అయిన శ్రీచక్ర స్వరూపం. పాపకర్మల వల్ల అనారోగ్యం తో నీరసించిన వారికి కూడా దయతో పైకిలేపి జీవనాన్ని అనగా ప్రాణము ఒసగుతుంది. అందుకే వ్యక్తిగత జాతకంలో సూర్యుని అనుగ్రహం కోసం, ఆరోగ్యం కోసం, ఇతర కష్టాలు, ఇబ్బందులు అధిగమించడానికి, సకల సంపదల కొరకు సౌందర్యలహరి లోని ప్రథమ శ్లోకం పారాయణం చేయాలి. ఈ శ్లోకము రోజుకు 1000 సార్లు చొప్పున 12 రోజులు కనీసం జపించి బెల్లం, నెయ్యి, కొబ్బరి లేదా క్షీరాన్నము నైవేద్యంగా పెట్టాలి. అప్పుడు కార్యసిద్ధి తప్పక కలుగును. నమ్మకం ప్రధానం.

**తనీయాంసం పాంసుం తవ చరణపంకేరుహాభవం-**
**విరించిస్సంచిన్వన్ విరచయతి లోకానవికలమ్ ।**
**వహత్యేనం శౌరిః కథమపి సహస్రేణ శిరసాం-**
**హరస్సంక్షుద్యైనం భజతి భసితోద్ధూలనవిధిమ్** ॥ 2 ॥

2వ శ్లోకంలో చంద్రుని అనుగ్రహం కోసం మాతృస్వరూప ఆరాధన వివరించారు. పదునాలుగు భువనములకు పైన బ్రహ్మాండంలో అమ్మ నివసించును. కనుకనే, తల్లి సర్వ లోకాతీత. పరబ్రహ్మ స్వరూపం అణువు కన్నా అతి సూక్ష్మమైనది. బ్రహ్మాండము కన్నా అతి పెద్దదైనది. కనుకనే ఆమె బిందు స్వరూపముతో సంకోచ వ్యాకోచ మూలాలను కలిగి సర్వ వ్యాప్తంగా సంచరించ కలిగే శక్తి కలిగి ఉంటుంది. అరుణ వర్ణం తల్లి పాదధూళి కుంకుమ సృష్టి అయితే, తండ్రి భస్మము విభూతి తెలుపు లయము. వారి కలయిక స్థితి పోషణ అనబడే అర్ధనారీశ్వర తత్వం. పోషణ చంద్రుని బాధ్యత. అమృతతత్వ స్వరూపం. దశ అనగా మన మానసిక స్థితిని ప్రతిబింబించేది. మన మనసు ఉత్సాహంగా ఉంటేనే మనం ఎటువంటి పరిస్థితుల్లో అయినా విజయం సాధించగలం. ఏ చిన్న విషయంలో అయినా మనం అపజయం పొందితే, మన హృదయంకూడా బాధతో నిండి పోతుంది. చంద్రుడు మన మనసుని ప్రతిబింబిస్తూ ఉంటాడు

.చంద్రమా మనసో జాతః అని శ్రీ సూక్తం లో చెప్పబడి ఉన్నది. శ్రీమాత సమయ కళ.

నవగ్రహాలలో అందుకే చంద్రునికి ముఖ్య స్థానం కల్పించారు. మనం నివసిస్తున్న భూమికి అతి దగ్గరగా ఉండే గ్రహం చంద్రుడు. భూమి మీద అత్యంత ప్రభావాన్ని చూపిస్తాడు. అదేవిధంగా మన మనసును విపరీతంగా ప్రభావితం చేసి, మన మనసుని తన ఆధీనంలో ఉంచుకోవడానికి ప్రయత్నిస్తూ ఉంటాడు. అందుకే జాతకుని మహర్దశ చంద్రుడు ఉన్న నక్షత్రం తోనే మొదలు పెట్టడం అనేది ముఖ్య కారణంగా తోస్తుంది. ఆయా చంద్ర నక్షత్రం ఏ గ్రహాన్ని సూచిస్తే ఆ గ్రహ దశ తో జాతకుని జీవితం ఆరంభం అవుతుంది. చంద్రుడు ప్రతి రోజు కూడా ఒక్కొక్క నక్షత్రం మీద 13 డిగ్రీల ౨౦ నిమిషాలు ఉంటూ ఉంటాడు. అనగా, ఒక్కొక్క నక్షత్రం మీద ఒక్క రోజు గడుపుతాడు. కనుక, మన బుద్ధికి, మనం చేసే పనులకు మధ్య ఒక వారధిగా సమన్వయకర్తగా చంద్రుడు తన విధులు నిర్వహిస్తాడు. కనుకనే వివిధ రాశులలో గ్రహాల మార్పుని అనగా గోచార ఫలితాలు చంద్రుని బట్టి చూడాలి. నవగ్రహాలలో మనోబుద్ధి కారకుడైన చంద్రుని ఆశ్శీస్సులు కొరకు, పోషణ, మనః శాంతి, రక్షణ మరియు సమాజంలో ఆకర్షణ, వైభవం కోసం శ్రీ ఆదిశంకర భగవత్పాదులు విరచించి అనుగ్రహించిన సౌందర్యలహరి లోని ఈ ౨వ శ్లోకం 55 రోజులు 1000 సార్లు పారాయణ చేయాలి. షోడశ కళల శ్రీ దేవి పాదరేణువు మహిమ గుర్తించి, బ్రహ్మ విష్ణు మహేశ్వరులు దేవి పాదపరాగాన్ని గ్రహించి శక్తిమంతులౌతున్నారు. అజ్ఞానులకు జ్ఞానాన్ని, జడులకు చైతన్యాన్ని, దరిద్రులకు సంపదలు, సంసారులకు మోక్షం ప్రసాదిస్తుంది. '**శృతి సీమంత సింధూరీ కృత పాదాబ్జ ధూళికా**' (శ్రీలలితా సహస్రనామం). శ్రీ విద్యోపాసకులగు దేవతలందరూ అమ్మవారి పాద ధూళిని తన శిరస్సున కుంకుమగా ధరిస్తారు. అమ్మవారి పాదాలకు వారు మనసా శిరసా పాదాభివందనం చేసినప్పుడు, ఆమె పాద పద్మం యొక్క పుప్పొడి అనబడే ధూళి కణం శిరస్సు అంటుకుని వారిని కాపాడుతుంది (మూక పంచ వింశతి). బ్రహ్మవిష్ణుమహేశ్వరులు ఆ అమ్మవారిని ఆరాధించి, ఆమె అనుగ్రహంతో సృష్టి స్థితి లయములనబడే విశేష కార్యములను అచంచలంగా, సమర్థవంతంగా నిర్వహిస్తున్నారు. వారు అంతా ఆమె అనుగ్రహ పాత్రులు కనుక, సదా ఆమె పాద ధూళిని తమ కార్య నిర్వహణ కొరకు స్వీకరించ గలుగుతున్నారు. '**శృతిసీమంత సింధూరీ కృత పాదాబ్జ ధూళికా**' అమ్మవారి పాదధూళి కుంకుమ పాపిటలో చంద్ర అనుగ్రహం కోసం ధరిస్తారు. సానుకూల శక్తి దైవత్వం కాగా, వ్యతిరేక శక్తి రాక్షసత్వం. ఊర్ధ్వ లోకాలకు వెళ్లడమే మోక్షం అని అని సాధారణంగా అనుకుంటూ ఉంటాం. అంటే మెల్లగా మనలో సానుకూల శక్తిని మేలుకొలుపుతున్నాం. జ్ఞాన మార్గం వైపు చూడాలని ఆశిస్తున్నాం. చంద్ర కారకత్వం పరతత్వమనేది ఒక అనుభూతి. అదే ఆధ్యాత్మికత.

**అవిద్యానా-మంత-స్తిమిర-మిహిర ద్వీపనగరీ, జడానాం చైతన్య-స్తబక మకరంద శ్రుతిర్ఝరీ దరిద్రాణాం చింతామణి । గుణనికా జన్మజలధౌ,నిమగ్నానాం దంష్ట్రా మురరిపు-వరాహస్య భవతి** ॥ 3 ॥

శ్రీ మాత అనుగ్రహం కలిగిన వారికి చింతామణి అని వెలుగుల మాల త్రోవ చూపిస్తుంది. మనస్సులోని

చీకటిని తొలగించే జ్ఞానం ప్రతివ్యక్తికి అవసరం. ఈ జ్ఞానం మంచిని పెంచి సుఖమైన జీవితానికి సోపానంగా నిలుస్తుంది. భవసాగరము లోని విజ్ఞాన సముపార్జన కోసం గురుని ఆశీస్సులు చాలా ముఖ్యం. సంతానం, విజ్ఞానం, సంపద, ఆరోగ్యం మొదలగునవి దేవ గురుని ప్రభావం వలన కలుగును. కనుక, నవగ్రహాలలో గురుని అనుకూలత కొరకు, గురు గ్రహదశ- అంతర్దశ జరుగుతున్నవారు మరియు విద్యార్థులు సౌందర్య లహరి లోని మూడవ శ్లోకాన్ని పారాయణ చేయవలెను. జగద్గురువు శ్రీ ఆదిశంకరాచార్యులవారు సాక్షాత్ పరబ్రహ్మ స్వరూపం. కనుక వారి ఆశీస్సులు జ్ఞాన సముపార్జనలో విజయం సాధించడానికి తోడ్పడుతాయి. శ్రీ వరాహస్వామి భూమాతను కాపాడిన విధంగా గురు స్వరూపంలో అజ్ఞాన తిమిరం నుండి పరబ్రహ్మమనే కాంతి వైపు మార్గదర్శనం కలుగును. అందరూ ముఖ్యంగా విద్యార్థుల జ్ఞాపక శక్తిని పెంపొందించే ఈ శ్లోకం పారాయణం చేస్తే ఉత్తమ ఫలితాలను పొందవచ్చును. విజయం వరిస్తుంది. కనీసం రోజుకు 11 సార్లు సౌందర్యలహరిలోని 3వ శ్లోకం పఠిస్తే 15/ 45 రోజులు చదివితే మంచి ఫలితం లభిస్తుంది.

**త్వదన్యః పాణిభ్యామభయవరదో దైవతగణః త్వమేకా**
**నైవాసి ప్రకటితవరాభీత్యభినయా ।**
**భయాత్ త్రాతుం దాతుం ఫలమపి చ వాంఛాసమధికం,**
**శరణ్యే లోకానాం తవ హి చరణావేవ నిపుణౌ** ॥ 4 ॥

రాహుగ్రహ అనుగ్రహ సిద్ధ్యర్థం ఆశీర్ముద్ర లేకుండానే అభయమొనొసగే అమ్మవారిని వేడుకోవాలి., శ్రీమాత పాశము అంకుశము పుష్ప బాణములు ధరించి నిత్యము కరుణిస్తుంది. అమ్మ అనుగ్రహం పొందాలి అంటే ముందుగా పాదదర్శనం చేయాలి. నేరుగా చూడరాదు. ఆ పాద దర్శనం మాత్రం చేతనే అమ్మ అనుగ్రహం పరిపూర్ణంగా పొందుతాం. రాహువు పూర్వజన్మలో నెరవేరని కర్మలను వర్తమానంలో పూర్తి చేయాలని సంకల్పిస్తాడు. విజ్ఞతతో దీనిని స్వధర్మ రక్షణకు వాడాలి. వరాహ అవతారలక్ష్యం అదే కదా. లోకకల్యాణార్థం స్వామి భూమిని రక్షించినట్లు, మనం కూడా ఈ జన్మలో రాహు అనుగ్రహం తో మంచి కర్మలు చేసేలా అమ్మవారు రక్షిస్తారు. రాహుదశ నడుస్తున్నవారు, అకారణ భయాలతో బాధించబడుతున్నవారు, కాలం కలిసి రానివారు, ఉన్నతమైన అభివృద్ధి కోరుకునేవారు శ్రీ అమ్మవారిని ఈ నాల్గవ శ్లోకంతో ప్రార్థిస్తే రోగ భయం, దుఃఖం అన్ని పటాపంచలవుతాయి. ఆరోగ్య ప్రదాయిని ఆ అమ్మలగన్నయమ్మ పాదాల శరణు కోరితే అన్ని భయాందోళనలు తొలగి జాతకుడు ఆరోగ్యవంతులు అవుతారు. శరణు శరణు అంటూ మనస్పూర్తిగా వేడుకుంటే స్పందించని తల్లి ఎక్కడ ఉండదుకదా. అందుకే ఆదిశంకరాచార్యులు "కుమాతా నభవతి" అన్నారు.

సమస్య తీవ్రతను బట్టి, జాతకుని ఆరోగ్య పరిస్థితిని బట్టి రాహు గ్రహ దశ అనుకూలతకు అమ్మవారిని కనీసం రోజుకు మూడు సార్లు చొప్పున (108/1008 సార్లు వీలును బట్టి) ఈ శ్లోకాన్ని 11/16/36/40 రోజులు పారాయణ చేయాలి. మాతృ వందనం తప్పనిసరి. ఆ దేవి దయ ఉంటే తక్కిన దేవతలు కూడా వరదాభయముద్రలతో దర్శనమిస్తారు. అనుకూల ఫలితాలను ఇస్తారు. ఇతర గ్రహ అనుకూలత కూడా కలుగుతుంది. ఆరోగ్యం మాత్రమే

కాకుండా, వృత్తిలో, కుటుంబంలో కూడా అభివృద్ధి సాధించగలరు.

**హరిస్త్వామారాధ్య ప్రణతజనసౌభాగ్యజననీం, పురా నారీ భూత్వా పురరిపుమపి క్షోభమనయత్ ।**

**స్మరోఽపి త్వాం నత్వా రతినయనలేహ్యేన వపుషా, మునీనామప్యంతః ప్రభవతి హి మోహాయ మహతామ్ ॥5॥**

ప్రణవం ప్రాణం కాపాడుతుంది. నారాయణి నారాయణులకు బేధం లేదు అని తెలుసుకోవాలి. త్రిపురాంతకుడు అయిన శివుని, మన్మధుని మాయలో పడని హరుని మోహినిగా మోహము లో ముంచేసింది కూడా ఆమె. ఇది అర్థం చేసుకుంటే మన ఇతిహాసాలను మనం అవహేళన చేయలేము. అదేవిధంగా అనంగుడు అయిన మన్మధుడు తన భార్య రతీదేవికి మాత్రమే కనబడతాడు. అది కూడా అమ్మ దయ వల్ల సాధ్యపడింది. ఆవిడ దయ ఉంటే సౌభాగ్యం నిరంతరం నిలిచేలా దీవిస్తుంది. భార్యాభర్తల మధ్య అన్యోన్యత పెంచడానికి ఇంతకన్నా మంచి ఉదాహరణలు ఎక్కడైనా ఉంటాయా. పోయిన ప్రాణములను తీసుకొచ్చి ఇవ్వగలిగే అంత శక్తి ఈ మంత్రము లో ఉన్నది. అందుకే దీనిని ప్రాణ ఆకర్షణ మంత్రము అని కూడా పిలుస్తారు. భక్తుల కోరికలు ప్రార్థన మాత్రముననే తీర్చి అనుగ్రహించే జగన్మాతయే ,అమృతాన్ని పంచే ఆరోగ్య ప్రదాత మోహిని స్వరూపం. అందుకే జననీం అని ప్రస్తుతించారు.

జ్ఞాన ప్రదాత బుధుడు. వాక్కుకి అతడే కారకుడు. తెలివితేటలు, లౌక్యం, బుద్ధి ఇతని ఆధీనంలోనే ఉంటాయి. బుధుడు ఎక్కువగా సూర్యునితో కలిసి బుధాదిత్య యోగం ని ప్రసాదిస్తూ ఉంటాడు. ఒక్కొకలిసి బుధాదిత్యవి లో కలిసిపోయి అస్తంగత్వం పొందుతూ ఉంటాడు. అనగా ఉనికిని కోల్పోతూ ఉంటాడు. అలాంటప్పుడు ఈ బలహీన బుధునికి బలం చేకూర్చడానికి ఈ శ్లోకం పారాయణం చేయడం చాలా ఉత్తమ ఫలితాలను ఇస్తుంది. హరిహరాదులు అమ్మ వారి అనుగ్రహానికి పాత్రులై ఉంటారు అటువంటి వారి ఆధీనంలో ఉన్న మనసు, కోరికలు బుధ గ్రహం అనుగ్రహంతో కలసి జాతకునిపై ప్రభావం చూపిస్తుంటాయి. బుధ మహాదశ, అంతర్దశలలో అదే విధముగా కాలపురుషుడి చక్రంలో ఆరవ రాశి అయిన కన్య రాశి అధిపతి బుధుడు కనక, రోగ రుణ శత్రు బాధల నుండి విముక్తి కొరకు బుధ అనుగ్రహం పొంమహాదశ, అంతర్దశలలోది శంకరాచార్య విరచిత సౌందర్య లహరి లోని పంచమ శ్లోకం 8 నుండి 12 రోజుల వరకు వెయ్యిన్నొక్క సార్లు పారాయణం చేసిన శుభఫలితాలనిస్తుంది.

**ధనుః పౌష్పం మౌర్వీ మధుకరమయీ పంచ విశిఖాః వసంతఃసామంతోమలయమరుదాయోధనరథః ।**

**తథాప్యేకః సర్వం హిమగిరిసుతే కామపి కృపాం అపాంగాత్తే లబ్ధ్వా జగదిద-మనంగో విజయతే ॥ 6 ॥**

శుక్రుడు మృతసంజీవనీవిద్య సాధించి పునర్నిర్మాణ శక్తితో జీవితేచ్ఛ పెంపొందించేవాడు. ఆయన అనుగ్రహం ప్రతి వారికి అవసరం. ముఖ్యంగా పరమేశ్వరునికి పుత్ర సమానుడు అందువలన, అమ్మవారికి అత్యంత ప్రీతిపాత్రుడు అయినాడు. శైలపుత్రి ప్రేమదేవుడైన కామదేవుని తన అనుగ్రహంతో కాపాడేందుకు క్రీగంటి చూపులతో ఆ మహాశివుని శాసించింది. రతీదేవికి సశరీరం గాను, ఇతరులకు అనంగునిగా జీవించే వరం ప్రసాదించింది. ఏ

విధంగా మన్మధుని తన పుత్రునిగా భావించిందో అదేవిధంగా శుక్రుని కూడా పరమేశ్వరుని అనుగ్రహం పొందిన మహా భక్తునిగా, పుత్రునిగా భావించింది. ప్రపంచం అంతా ఆనందంగా ఉండడానికి శుక్రుడు మరియు అనంగుడు ఇద్దరూ ముఖ్యులే.

జాతకంలో శుక్రుడు బలహీన పడి ఉంటే, తిరిగి తన శక్తిని పుంజుకుని సంసార జీవితం సజావుగా సాగేందుకు, సంతాన భాగ్యాన్ని ప్రసాదించేందుకు దోహదపడతాడు. శుక్ర మహాదశ, అంతర్దశ అవుతున్నవారు, వివాహం ఆలస్యం అయినవారు, అమ్మవారి యొక్క ఈ శ్లోకం ప్రతిరోజు 500 సార్లు, 21 రోజులు పాటు పారాయణ చేయడం వలన సకల విజయాలు సర్వశుభాలు శుక్ర అనుగ్రహం వల్ల పొందవచ్చును. అపమృత్యు దోషం కూడా తొలగిపోతుంది.

**క్వణత్కాంచీదామా కరికలభకుంభస్తననతా పరిక్షీణా మధ్యే**
**పరిణతశరచ్చంద్రవదనా ।**
**ధనుర్బాణాన్ పాశం సృణిమపి దధానా కరతలైః**
**పురస్తాదాస్తాం నః పురమథితురాహోపురుషికా ॥ 7 ॥**

అహం నాశనం, మంగళ ప్రదం కేతువు...శత్రు నాశనానికి, అంతః శత్రు నాశనం కొరకు, నవగ్రహాలలో జ్ఞాన, మోక్ష కారకుడు అయిన కేతు గ్రహ అనుగ్రహానికి అమ్మవారి సౌందర్యలహరి సప్తమ శ్లోకం పారాయణ ఉత్తమం. శ్రీ ఆది శంకరాచార్యులవారు ఈ సప్తమ శ్లోకాన్ని కాంచీపురం నివాసి శ్రీ శ్రీ శ్రీ కామాక్షి అమ్మ కరుణ మనమీద నిరంతరము వుండాలని, ఆధ్యాత్మిక చింతన మన జీవనంలో భాగం కావాలని ప్రసాదించారు ఎటువంటి అడ్డంకులు, అవరోధాలు జీవితంలో ఎదుర్కొంటున్నా ఈ ఒక్క శ్లోకం చదివితే చాలు, అమ్మవారు అడ్డంకులన్నీ తొలగించి వేసి, సుమార్గాన్ని సూచిస్తుంది.

త్రిపురాంతకుడు అయిన హరుని యొక్క అహాన్ని సైతం నాశనం చేసిన అమ్మవారు... (ఆహో పురుషిక) ... అతని అహం తానే అయిన అమ్మవారు. అతనిలోని విమర్శ శక్తి శ్రీ లాస్యేశ్వరి. శివుడుని సమయునిగా పిలుస్తారు. ఆమె సమయే శ్వరి. సమయా చారగా పిలవబడుతుంది. ఆమె తన సన్ననినడుముకి ధరించిన వడ్డాణానికి కల చిరుమువ్వలు చేసే సవ్వడి వేదార్థాలను వల్లిస్తున్న శబ్దం లాగా ఉంటుంది.

కుజవత్ కేతువు అనే పదం సామ్యము ఇక్కడ తీసుకోవడం సముచితం. కేతువు కూడా మంగళకారకుడుగా గ్రహించాలి. మోక్షము మంగళమే కదా! శక్తివంతమైన అంతశ్చేతన కేతువు. ఎగిరే ధ్వజం, నెమలీకలు ఇవన్నీ కేతువు యొక్క సంకేతములు. అహాన్ని నాశనం చేసే గుర్తులు. శుభ కేతువు ధర్మపోరాటం చేయిస్తాడు. అందుకే ధర్మ త్రికోణంలో మాత్రమే కేతువు యొక్క అశ్విని, మఖ, మూల నక్షత్రాలు ఉండడం గమనార్హం.

నవగ్రహములలో కేతు గ్రహం జ్ఞానము, మోక్షములకు దారి చూపిస్తాడు. ఆ చక్కని దారి ఆ పరమ శివునికి అర్ధాంగి అయిన కోరికలు తీర్చే కామాక్షీదేవి పాదపద్మములే అన్నది ఈ శ్లోకంలో స్పష్టమవుతున్నది. ఇందులో ఆయుధములను చేతపట్టిన శ్రీమాత తన భక్తులైన సామాన్య మానవులను రక్షించడానికి మాత్రమే ఉపయోగిస్తుంది అనేది సుస్పష్టం. ముఖ్యంగా కేతు గ్రహము ప్రభావము వల్ల బాధపడేవారు, కేతు దశాంతర్దశలు

జరుగుతున్నవారు కేతు నక్షత్రములలో జన్మించిన వారు అమ్మవారికి కుంకుమ పూజ చేసి ఈ శ్లోకం 45 రోజులు 1000 సార్లు చొప్పున పారాయణ చేస్తే చక్కని జీవితాన్ని పొందగలరు.

**సుధాసిన్ధోర్మధ్యే సురవిట పివాటీ పరివృతే మణిద్వీపే నీపో**

**పవనవతి చిన్తామణి గృహే ।**

**శివాకారే మఞ్చే పరమశివపర్యఙ్క నిలయాం భజంతి**

**త్వాం ధన్యాః కతిచన చిదానన్దలహరీమ్** ॥ 8 ॥

నవగ్రహాలలో అందరినీ క్రమశిక్షణలో ఉంచే శనీశ్వరుని అనుకూల ఫలితాలు పొందటానికి జగద్గురువుల సౌందర్యలహరిలోని ఈ శ్లోకం ఉపయోగపడుతుంది.

సదాశివతత్వం కోరికలు ఇచ్ఛాశక్తి కామేశ్వరుడు, కోరికలు తీర్చే తల్లి క్రియా శక్తి కామేశ్వరి. ఆత్మజ్ఞానాన్ని ప్రసాదించే జ్ఞానశక్తి చిదానందలహరి.

కామేశ్వరీదేవి కామేశ్వరుని ఒడిలో మనలను అనుగ్రహిస్తుంది. శనిదేవుని అనుగ్రహం ఎల్లవేళలా అనుకూలంగా మార్చుకోవడానికి, చిత్త చాంచల్యం లేకుండా ఉండడానికి, మంద బుద్ధి కలగకుండా ఉండడానికి ఈ శ్లోకం పారాయణ చేస్తారు. శని మహాదశ అంతర్దశలు నడుస్తున్నవారు, ఏలినాటి శని, అష్టమ శని వలన గోచారరీత్యా ఇబ్బందులు పడుతున్న వారు, ఆయుర్దాయము కొరకు, వివాహాది శుభకార్యములకు, వృత్తి ఉద్యోగాలలో స్థిరత్వం కోసం తపించేవారు నివారణగా ప్రతి రోజు కనీసం 11 సార్లు చొప్పున ఆయా దశాంతర్దశా సమయం ముగిసే వరకు లేదా 1008 సార్లు/16 రోజులు లేదా 2200 సార్లు చొప్పున 12 రోజులు పాటు ఈ శ్లోకం పారాయణ చేయాలి.

**మహీం మూలాధారే కమపి మణిపూరే హుతవహం స్థితం**

**స్వాధిష్ఠానే హృది మరుతమాకాశముపరి ।**

**మనోఽపి భ్రూమధ్యే సకలమపి భిత్వా కులపథం సహస్రారే**

**పద్మే సహ రహసి పత్యా విహరసే** ॥ 9 ॥

అమ్మవారి సూక్ష్మరూప ధ్యానంతో కుండలినీ యోగ సాధన- శివశక్తుల సామ్య ఆరాధన, దంపతుల మధ్య అన్యోన్య అవగాహన వివరించే ఈ తొమ్మిదవ శ్లోకము ఎంతో ప్రభావవంతమైనది. భక్తి, జ్ఞాన, యోగ మార్గములు ద్వారా కార్యసిద్ధి కలుగుతుందని భగవద్గీతలో చెప్పబడింది. కనుక శంకరాచార్యులవారి అనుగ్రహం వలన ఈ శ్లోకం భక్తితో పారాయణం చేయడం ద్వారా కార్యసిద్ధి కలుగుతుంది.ఆరోహణ క్రమంలో షట్చక్రముల తో బ్రహ్మరంధ్రము వరకు సాధకునికి జరుగు మార్పులను శ్రీ శంకరాచార్యులవారు ఈ శ్లోకంలో ప్రస్తావించారు. జ్యోతిష శాస్త్ర పరంగా జలతత్వ రాశుల నుండి అగ్నితత్వ రాశుల లోకి ఏదైనా గ్రహం ప్రవేశించినప్పుడు గండాంతమని చెప్పబడుతుంది. అనగా, ఆ ప్రయాణం అత్యంత ప్రభావితమైన ఫలితాలను ఇస్తుంది అని అర్థం.

మనకు సమయాచారం ప్రధానమైనది. అమ్మవారిని అంతర్ముఖ సమారాధ్వరంగా జలతత్వతాం. కైవల్య ప్రాప్తి కొరకు అమ్మవారి చరణములను ఆశ్రయిస్తాం. ఆమూలాగ్రం తెలుసుకోవడం అనే మాటకు అర్థం మూలాధారం నుండి బయలుదేరే కుండలినీ శక్తి సహస్రారంలో కలవడం గురించి తెలియడం. ప్రతి ప్రాణిలో "శక్తి"గా అంతర్భూతమై ఉంటుంది. అంతర్ముఖంగా అమ్మవారిని అర్చించడం ద్వారా సుఖమైన దాంపత్య జీవనం పొందవచ్చును. పాంచభౌతికమైన ఈ శరీరం

అమ్మవారి ఆలవాలమైనది. అది గ్రహించి పవిత్రంగా, ఆరోగ్యంగా ఉంచుకునేందుకు ప్రయత్న లోపం లేకుండా సాధన చెయ్యాలి. వివాహానికి ముఖ్య కారణమైన నవగ్రహములలోని కుజ గ్రహ అనుగ్రహం కోసం సౌందర్యలహరి లోని ౯వ శ్లోకం పారాయణ మంచి ఫలితాలను తప్పక ఇస్తుంది. దూరమైన బంధాలను, బంధుత్వాలను తిరిగి కలుపుతుంది. కుండలినీయోగం అంటే శక్తి రూపంలో ఉన్న నాడులను, షట్చక్రములు దాటి మనసును జయించాలి. ఆ పరమాత్మలో లయము కావడమే మోక్ష సాధన. మూలాధార చక్రము, మణిపూరక చక్రము, స్వాధిష్ఠానచక్రము, మణిపూరకచక్రం, విశుద్ధ చక్రము, ఆజ్ఞా చక్రము. ఇవి వరుసగా భూ, జల, అగ్ని, వాయు మరియు ఆకాశ తత్వం లకు సంబంధించిన పంచభూతాలకు అలవాలము. ఈ పంచభూతాల తత్వాలను అమ్మ అనుగ్రహంతో దాటుకుని ఆ దేవదేవి పాద కమలాలపై తలవాల్చి అర్చిన్చడమే దాసోహం అంటారు. అలా దాసోహం అనడమే దాంపత్య ధర్మం అందుకే సంసార సుఖం కోసం మరియు ధర్మబద్ధమైన దాంపత్య బంధం కోసం కుజుని యొక్క అనుగ్రహం కావాల్సి వస్తుంది. అగ్ని తత్వ సంబంధితుడైన కుజుడు నిప్పులో కాల్చిన బంగారం వల్లే శుభఫలితాలను ఇస్తాడు. సమయాచారులు త్రిపురసుందరీదేవిని ఈ పద్ధతిలోనే ఆరాధిస్తారు. నాడీ వ్యవస్థను మనస్సును అనుసంధానం చేస్తారు. జ్ఞానం లేని కర్మ మరియు కర్మ లేని జ్ఞానం, ఎప్పటికీ ఫలించవు. శూన్య ఫలితం. జ్ఞానశక్తి క్రియాశక్తి ద్వారా అమ్మవారి అనుగ్రహాన్ని పొందడానికి ప్రయత్నిస్తారు. నిజానికి ఆ సమన్వయం ధ్యానం ద్వారా వస్తుంది. గుప్తమైన మంత్ర సాధనము జాగ్రత్తగా చేయాలి. వాటికి సవ్యంగా గురువుల యొక్క ఉపదేశం ఉండాలి. గురుసేవా పరాయణుడు, శుద్ధ సత్వ గుణ సంపన్నుడు, భక్తి అష్టాంగ యోగ ప్రవర్తకుడు అయిన సాధకుడు కుండలినీ శక్తి యొక్క అనుగ్రహమును పొందగలరు. మహామనస్సు సహస్రదళపద్మంలో బ్రహ్మము అయిన శివునితో ఐక్యమయి సాధకునికి అద్వైతానుభూతి కలుగుతుంది.

జ్ఞాన క్రియా శక్తులు దంపతులు ఇరువురిగా అన్వయం చేసుకుంటే అర్ధనారీశ్వర తత్వం బోధపడుతుంది. సుప్తావస్థ నుండి జాగ్రదవస్థ కు మేల్కొల్పడం కుజ గ్రహం యొక్క ధర్మం. నిరంతరం దంపతులిరువురు ఒకరి నొకరు జాగృతం చేసుకోవడానికి, వివాహం కాని వారికి వివాహం జరగడానికి ఈ శ్లోకం పారాయణం మేలు చేస్తుంది. నవగ్రహాలు, ౨౭ నక్షత్రాలు వారికి కూడా అనుకూల ఫలితాలు కలగడానికి ప్రత్యేకించి ఈ శ్లోకం పఠించడం ఉపయోగపడుతుంది. కామిత ప్రదాయని శ్రీ మాత. 1008 సార్లు 45 రోజుల పాటు పారాయణ చేయాలి. దంపతుల మధ్య అన్యోన్యత, అవగాహన, పరిస్థితులపై ఆధిపత్యం లభిస్తాయి.

ఈవిధముగా నవగ్రహముల అనుగ్రహమునకు సౌందర్యలహరిలోని మొదటితొమ్మిది శ్లోకములు నివారణగా శ్రీ భగవతపాదులు ప్రసాదించారు. ఆయుర్దాయానికి, సకలసంపదలు, వంశాభివృద్ధికి శ్రీచక్ర వర్ణన గల 10, 11 శ్లోకములు పారాయణ చేయాల్సి ఉంటుంది. వివిధ గ్రహముల కలయిక వలన ఏర్పడే ఫలితములు మిగిలిన శ్లోకములలో వివరించారు. రవి చంద్రుల కలయిక వలన ముగవారి చేత మాటలు పలికించే

శక్తి గల శ్లోకం 12వ శ్లోకం. రవి, రాహువుల కలయిక వలన ఏర్పడు కరోనా వంటి మహమ్మారి వ్యాధులకు 14వ శ్లోకం నివారణగా నిలుస్తాయి. ఆయా గ్రహ సంఖ్యల కలయిక వలన వచ్చు సంఖ్యా కల శ్లోకములు నివారణగా సమాజానికి అందుబాటులో శత శ్లోకములలో ఉంచిన శ్రీ గురుదేవులకు జాతి సమస్తం రుణపడినది.

## ముగింపు

నారాయణి త్రిపుర సుందరిగా సగుణ రూపం కలిగి శ్రీ చక్ర సంచారిణియైనది. శివానుజ సరస్వతీ తత్వంతో అంతర్వాహిని కుండలినిశక్తిగా ఉన్నది. శ్రీ రాజరాజేశ్వరిగా పంచకృత్య పరాయణి "శివాకారే మంచే" అని వర్ణింపబడి జగత్పిత ఆ పరమశివుని పర్యంకమున చిదానందలహరిగా శ్రీమత్సింహాసనేశ్వరీదేవి ఉన్నది.

అందుకే శ్రీమాతకు దివ్యత్వం ఎక్కువ. సహస్రారంలో నాద బిందు కలయిక ఏదో త్వరపడి వేచి చూసిన క్షణికమైన కలయిక కాదు. లయకారుని యొక్క సతీదేవిగా నిర్గమించి తిరిగి లాస్య ప్రియ పార్వతిగా ఆవిర్భవించి శివశక్తియై, సృష్టికార్యం కోసం అమృతధార కురిపించిన ఆనందభైరవీ ఆనందభైరవుల పునస్సమాగమం. అందుకే ఇది సృష్టి కారకులు జననీ జనకులు పంచిన ఆనందలహరి అయినది. భోగ మోక్ష ప్రదాయిని శ్రీవిద్యాదేవి.

శ్రీ ఆదిశంకరులు విశ్వమానవాళి క్షేమాన్ని కాంక్షించి వేదవాఙ్మయములలో సారాన్ని గుప్తంగా శ్లోకములలో పొందుపరిచి మనకు శివశక్తుల ప్రసాదంగా అందించారు. మన సంస్కృతి పదిమంది మేలు కోరుతుంది. అది ముందు తరాల వారికి వారసత్వంగా అందించవలసిన బాధ్యత నేటి తరం మీద వున్నది. వేదాంగములలో ఒక్కటైన జ్యోతిషశాస్త్రం భవిష్యత్ సుఖమయం చేయడానికి మార్గదర్శి కావాలి. అందుకు నిస్వార్థంగా గురు ముఖతా విద్య నేర్చినవారు జనహితం మనహితం కావాలి అనుకుని ముందుకు రావాలి. మన వాఙ్మయములో కల ఉపయుక్త విషయాలు అందరికి అందుబాటులో ఉంచాలి.

ఓం సర్వేత్ర సుఖిన స్సన్తు, సర్వే సన్తు నిరామయా
సర్వే భద్రాణి పశ్యన్తు మాకశ్చిః దుఃఖః మాప్నుయాత్
ఓం శాన్తి శ్శాన్తి శ్శాన్తిః

## About the Author



**Dr. Thatavarthi Rajeswari,** M. Sc, Ph.D. in Human Genetics. Presently practicing DNA Astrology with counseling. Dr. Rajeswari is interested in Vedic Astrology from childhood from her father, late Sri Thatavarthi Suryanarana Murty garu. She has learnt Astrology from late Sri Jannabatta Veerabhadraih guruvu garu. Published astrological articles continuously for three years in an online magazine, the Telugu Talli, publishes from Canada. She also regularly publishes articles in different groups on Facebook like Vedic Vision**, జ్యోతిషాభ్యాసం సందేహాలు, శ్రీ సూర్యకృష్ణ ఆస్ట్రో** and others. Supports as honorary counselor for 'Family Counseling' since 2015. She also guides to solve the individual problems through remedies from Soundarya Lahari, Sri Suktam, Hanuman Chalisa and Sri Vishnu Sahasranaamam. She published a book titled, '**యా దేవీ సర్వభూతేషు నవగ్రహదోషనివారిణి... సౌందర్య లహరి. (మూలం: శ్రీ ఆదిశంకరాచార్య)**', Bhava vivarana by Sri Thatavarthi Suryanarana Murty.




# Section Three

# Sanaatana Dharma News

सर्वे जनाः सुखिनो भवन्तु
वेद संस्कृति समितिः
ॐ
सत्यं वद धर्मं चर
धर्मो रक्षति रक्षितः

# Sri Tyagaraya Aaradhana Mahotsavam

Sunnyvale, CA, USA

As part of our initiatives to **Protect, Preserve and Promote Sanatana Dharma**, we participated in **Sri Tyagaraya Aaradhana Mahotsavam** organized by South India Fine Arts here in Sunnyvale, CA, USA, on 15-2-2026, which is incidentally Celebrated as Maha Shivaratri too. It has been a divinity filled musical experience to sing in a group of over 300 Carnatic music followers, The *Pancharathna Krithis* of Saint Sri Tyagaraja. Reported by Dr. Ketaraju Purnima Kameswsra Rao, and Smt. K. Varalakshmi from Sunnyvale CA USA.





Conference Report of

# World Association of Hindu Academicians (WAHA)

Third International Conference

*7–8 March 2026 | Dev Sanskriti Vishwavidyalaya, Haridwar*

**Delegation Report — Veda Samskruti Samiti (VSS), Hyderabad**
*Delegates: Shri Nagesh Jayanti (Vice President)*
*and Smt. Lalitha B. Krishna (Executive Secretary)*
March 2026

The Third International Conference of the World Association of Hindu Academicians (WAHA) was held on 7–8 March 2026 at Dev Sanskriti Vishwavidyalaya (DSVV), Gayatri Kunj–Shantikunj, Haridwar, Uttarakhand. The conference brought together academicians, researchers, practitioners, and thought leaders from across Bharat and the wider Hindu intellectual diaspora to deliberate on the theme of "Hindu Bodh se Viksit Bharat"—reimagining a developed India through the civilizational lens of Hindu thought.

The two-day conference was organized into multiple plenary sessions and sixteen parallel paper-presentation sessions spanning a remarkably broad thematic canvas. The sessions covered Health and Wellness, Shiksha (Education), Sanskriti, Kala evam Rajniti (Culture, Art, and Politics), Vyakti-Parivar-Samaj (Individual, Family, and Society), Bhasha and Pandulipi (Language and Manuscripts), Stree Vimarsha (Women's Discourse), Indian Knowledge Systems: Direction and Purpose, Vidhi evam Vigyan (Law and Science), Media and Values, and Economy and Culture.

Across these sessions, over eighty papers were presented by researchers from universities, research institutions, and independent scholars from across Bharat. The presentations ranged from empirical case studies in integrative therapy using Indian Knowledge Systems to theoretical frameworks for decolonizing social sciences, from analyses of Vedic governance principles to explorations of ecofeminism in the Atharva Veda. The diversity was itself a statement: Hindu intellectual tradition is not a narrow, singular discourse but a vast, multi-dimensional civilizational inheritance that speaks to virtually every domain of contemporary concern.

## VSS Paper Presentations

The Veda Samskruti Samiti was represented in the paper presentations by Shri Nagesh Jayanti, who presented two papers across different thematic sessions. Both papers extended the Conscious Bridge framework into new domains, demonstrating the versatility and depth of the approach that VSS is developing.

## Paper 1: The Conscious Bridge: Integrating Upanishadic and Brahma Sutra Pedagogies with AI for Holistic Student Development and Wellness

Presented in the Shiksha (Education) session, this paper addresses the contemporary crisis in student mental health—not as a counselling deficit but as a fundamental design failure in the architecture of modern education. Drawing on recent data from the NIMHANS multi-institutional study (2025) and Supreme Court guidelines on student mental health, the paper argues that modern education treats students as cognitive processors while systematically ignoring their physical, energetic, emotional, and meaning-making dimensions.

The paper introduces two original theoretical contributions. The first is the elevation of the Taittirīya Upanishad's Pancha Kosha (five-sheath) model from one pedagogy among eight in the earlier Conscious Bridge framework to a governing wellness architecture within which all other pedagogies operate. Each Kosha—Annamaya (physical), Pranamaya (vital-energetic), Manomaya (mental-emotional), Vijnanamaya (intellectual), and Anandamaya (meaning and purpose)—is mapped to measurable indicators, AI methods for tracking, and targeted interventions.
The second contribution is the Antahkarana Intelligence Model, derived from the Katha Upanishad's chariot metaphor. This model proposes that AI systems for education should be designed to address all four faculties of the inner instrument—Manas (sensory mind), Buddhi (discerning intellect), Chitta (memory-impressions), and Ahamkara (self-concept)—rather than operating only at the Manas level as current EdTech platforms do. Together, these frameworks inform the design of an AI-Enabled Kosha Dashboard and a four-tier Conscious Bridge architecture, with a concrete pilot implementation strategy for the Telugu states.

## Paper 2: The Conscious Bridge: Śrauta as Civilizational Alignment Architecture for Vikasita Bharat

Presented in the Sanskriti, Kala evam Rajniti session, this paper extends the Conscious Bridge framework into the domain of civilizational governance and statecraft. The paper examines the Śrauta tradition—the rigorous system of Vedic ritual performance preserved through oral transmission and precise procedural adherence—as a model for institutional alignment in a modern nation-state.

The core argument is that the Śrauta system embodies principles of precision, accountability, collective coordination, and adherence to higher purpose (Rta) that are directly relevant to the challenge of aligning diverse institutions toward the goal of

Vikasita Bharat. Just as a Śrauta Yajna requires multiple functionaries (Hotr, Adhvaryu, Udgatr, Brahma) performing distinct roles in precise coordination under a shared framework, the pursuit of national development requires alignment across government, academia, industry, and civil society.

The paper proposes a Śrauta-inspired Alignment Architecture that maps Vedic ritual roles to contemporary institutional functions and uses the Conscious Bridge's AI capabilities for monitoring alignment, detecting drift, and enabling course correction. This represents a novel application of Vedic knowledge to governance design—demonstrating that the tradition offers not just spiritual wisdom but sophisticated models of organizational coherence.

**Conclusion**

The Third WAHA Conference at Dev Sanskriti Vishwavidyalaya was a gathering of both intellectual ambition and practical purpose. For Veda Samskruti Samiti, it served as a platform to present original research, build strategic relationships, and encounter a living model of the very kind of institution that the Vision Bharat 2037 roadmap seeks to nurture across the nation.

The Conscious Bridge framework—now extending from education and wellness into governance and statecraft—continues to demonstrate its depth and versatility as a vehicle for translating India's ancient pedagogical and philosophical heritage into actionable contemporary frameworks. The collaborations initiated at Haridwar represent the next chapter in this journey.

As the Rig Veda reminds us: आ नो भद्राः क्रतवो यन्तु विश्वतः — Let noble thoughts come to us from all directions. The WAHA Conference, held at the sacred confluence of the Ganga and the Gurukul tradition, was a gathering where such thoughts were not merely invited but actively produced.


देव संस्कृति
विश्वविद्यालय
Max Academy Tirupati 7893765369 Mar 7, 2026, 09:49


Max Academy Tirupati 7893765369 Mar 7, 2026, 15:08


Max Academy Tirupati 7893765369 Mar 8, 2026, 11:21

# वेद सम्स्कृति समिति (वि.यस्.यस्.) भाविकार्यक्रमसंदेशः

पंजीकृत नं - ९६१/२०१६

भाग्यनगरम्

ॐ

श्रीमहागणाधिपतये नमः

श्रीमहासरस्वत्यै नमः

## - Vision Bhaarat 2037 -

अस्मिन् जगति बहवः वीराः विश्वं जयित्वा विश्वविजेता भवितुम् अभिलषितवन्तः। किन्तु भारतदेशः कदापि तादृशं प्रयत्नं न कृतवान्। बहुषु शताब्देषु तु भारतवर्षं विश्वगुरु इति कीर्तिम् अलभत। अतीतानि किञ्चन शताब्दान्य् आगतानि विदेशीयानाम् आक्रमणानां कारणात् भारतीयस्य सनातनधर्मप्रसारः अवरुद्धः जातः।

तथापि भारतं सर्वदा विश्वगुरुत्वमेव प्रधानं मन्यते। विश्वगुरुत्वस्य पुनरुत्थानाय वेदसंस्कृतिसमितिः एतद् दृष्टिपत्रम्, भाविकायर्क्रमसन्देशं च भवन्तः पुरतः प्रस्तौति। अस्माकं दृढविश्वासः अस्ति—भवति-भारतीयाः सर्वेऽपि नागरिकाः एतत् सहृदयतया, सम्यगवबोधेन च स्वीकरिष्यन्ति।

गोब्राह्मणेभ्यः शुभमस्तु नित्यम्

लोकाः समस्ताः सुखिनो भवन्तु

यत्र गोमातुः, ब्राह्मणत्वस्य च संरक्षणं भवति, तत्र वसन्तः सर्वे जनाः सुखिनः भवन्तु—इति अस्य वेदसूक्तस्य भावः। एतस्य सूक्तस्य आधारेणैव अयं संदेशः रचितः।

मैकालेयशिक्षणस्य प्रभावः

अतीतानि द्वे शताब्दे व्यतीते मैकालेन रचिते शिक्षणप्रणाली-प्रभावात् भारतीयस्य गुरुकुल-आधारित-धार्मिक-नैतिक-शिक्षणम् अल्पम् अल्पं लुप्तम् अभवत्— इदं सर्वविदितमेव। अंग्लभाषाप्रणालीद्वारा देशः विश्वस्य उन्नतेषु राष्ट्रेषु चतुर्थस्थानं प्राप्तवान्—इदं हर्षकार्यमेव। किन्तु अपरः पक्षोऽपि अस्ति—सनातनधार्मिकजीवनम् संस्काराः नैतिकता सदाचारः एते सर्वे क्षीणाः अभवन्। सरकाराः, समाजः च धार्मिक-नैतिक-मूल्येभ्यः दूरं गन्तुं आरब्धवन्तः—इति वचनं सत्यात् दूरे नास्ति।

श्रौतकर्मणां, अग्निहोत्रिणां च लोपः भारतीयं श्रौतकर्म अद्य समूलं लुप्तिपथेऽस्ति। जनानां मध्ये ब्राह्मणत्वम्—सत्यं, स्वाध्यायः, तपः, यज्ञः—नश्यन् नश्यति। नित्य-अग्निहोत्रिणः अत्यल्पाः अवशिष्टाः— देशे हस्ताङ्गुल्याः यावत् सङ्ख्या गणनीयाः। अग्निहोत्रिणां विना श्रौतकर्म सिद्धिं न गच्छति। अत एव तेषां पुनरावेशः, निवासव्यवस्था, निष्काम-जीवन-प्रशिक्षणं च—अनिवार्यम्। श्रौतकर्म—विश्वसमत्वस्य, पर्यावरणशुद्धेः च मेरुदण्डः।

१. वेदग्रामपुनर्निर्माणम् वेदग्रामेषु अनिवार्यतया भवेत्—गोशाला श्रौतकर्मवेदिका श्रौतकर्म-अनुष्ठानम् गुरुकुलम्

वैदिक-आधारित-आधुनिक-शिक्षणम् धर्माधारितपाठ्यक्रमः संस्कृताधारित- वेदपाठशाला

वेदवाङ्मयाधारित-शिक्षापद्धतेः लोपात् वेदशास्त्रीयाः अनुसन्धाना अपि विरता। चत्वारः वेदाः—तासां शाखाः ११३१ प्राप्यन्ते। अद्य तु ११ शाखाः एव उपलब्धाः। अन्याः सर्वाः—अग्निना, आक्रमणैः, अचिन्त्येन नाशेन वा—विलुप्ताः। अनेकानि तालपत्र-पाण्डुलिपीनि विदेशेषु पुस्तकालयेषु, सङ्ग्रहार्थालयेषु च निहितानि—इति श्रूयते।

अतः वेदवाङ्मयस्य विस्तीर्णं अनुसन्धानम् अनिवार्यम्।

२. वैदिकविश्वविद्यालयस्थापना – वेद-विज्ञान-शोधः

प्रत्येक-राज्ये—एकः वैदिकविश्वविद्यालयः, वेदवाङ्मय-शोधकेन्द्रम् वेदविज्ञान-शोधप्रकल्पः विश्वस्य, भारतस्य च बहुषु स्थानिषु स्थिता तालपत्र-पाण्डुलिपयः भारतं प्रत्यानीयन्ताम्, सम्यक् संरक्षिताश्च क्रियन्ताम्—एवं कर्तुं नितरां आवश्यकम्।

आयुर्वेदस्य पतनम्

यद्यपि अद्यतनं चिकित्सापद्धति-संस्थानं आधुनिकतमं मन्यते, तथापि जनाः सन्तुष्टाः न दृश्यन्ते।

द्वौ कारणौ—

१. पाश्चात्य-चिकित्सा = रोग-निवारणं न, केवलं रोग-उपचारः।

२. भारतीय-चिकित्सा = रोग-निवारण-प्रधानम्, किन्तु अतीतानि २०० वर्षाणि अनुसन्धाने विरामः नूतनऔषधविकासः न वनौषधीनां संरक्षणं न्यूनम्

एते कारणानि आयुर्वेदम् अद्य नूतनरोगेषु सशक्तं न कर्तुम् अर्हति।

३. आयुर्वेद-अनुसन्धानालयाः प्रत्येक-राज्ये आयुर्वेद-अनुसन्धानकेन्द्रम् स्थापनीयम्।

४. चिकित्सीय-वनौषधि-वनेषु

प्रत्येक-जिले औषधीय-वृक्ष-वनम् —अनुसन्धानार्थम्, संवर्धनार्थं च—अनिवार्यम्।

५. संयुक्त-चिकित्सा-शोधालयाः

अद्य—एलोपैथी आयुर्वेदः होमियोपैथी योगः प्राकृतिक-चिकित्सा सर्वं उपलब्धम्, किन्तु कस्य रोगस्य कः उपचारः श्रेष्ठः— जनाः न जानन्ति।

अतः—मिथ्या-उपचारः अत्यधिकव्ययः आरोग्यहानिः वर्धन्ते। अतः समस्त-चिकित्सा-पद्धतीनां संयुक्तशोधालयः, संयुक्त-चिकित्सालयः च अनिवार्यः।

प्रस्ताव-सङ्क्षेपः

१. वेदग्रामाः — श्रौतकर्मकेन्द्राणि प्रत्येक-जिले एकम्
२. वैदिक-विश्वविद्यालयम् — शोधकेन्द्रम् प्रत्येक-राज्ये एकम्
३. औषधीय-वनेषु प्रत्येक-जिले एकम्
४. आयुर्वेद-अनुसन्धानालयः प्रत्येक-राज्ये एकम्
५. संयुक्त-चिकित्सा-अनुसन्धान-चिकित्सालयः प्रत्येक-राज्ये एकम्

प्रथम-चरणः — २०२६ तमे वर्षे एकस्मिन् राज्ये, एकस्मिन् जिलायां च आरम्भः।
द्वितीय-चरणः — २०३७ तमे वर्षे समग्रे भारतवर्षे स्थापना।

भारतीयानां प्रति आह्वानः

एषः महान् कार्यः। एतत् कार्यं विस्तारितुं सरकारं, देवालय-निधीन्, उद्योगसमूहान् च प्रेरयितुं भवतः सहयोगः अत्यावश्यकः। समितिदत्ते गूगल-प्रपत्रे

https://forms.gle/S2FtT3kv7PqoN93e9 (लिङ्कः उपरि निर्दिष्टः).
भवन्तः स्वसहमत्याः, सहयोगस्य च संकेतं अवश्य पूरयन्तु।

धन्यवादाः।
ॐ तत्सत्
शुभं भूयात्।



**आकेल्ल-हेमकान्त-प्रभाकर-रावुः**
व्यवस्थापकः एवं अध्यक्षः
वेदसंस्कृतिसमितिः
भाग्यनगरम्
९–१२–२०२५
**Whatsapp क्रमांकः ९२४६५७२१८२**
Email: akellahp@gmail.com
www.vedasamskrutisamiti.org.in

# Veda Samskruti Samiti

13-1-62 & 13-1-47/1
Veenapani Nagar, Malkajgiri
HYDERABAD Telangana



Veda Samskruti is an inherent intellectual property of Bhaarata dEsham. It is the basic duty and right of every citizen in Bhaarata dEsham to protect this Intellectual property. Indian Constitution and Law provides provision for protection and preservation of its culture, its monuments, architecture etc.

The Chaturvedas said to have 1131 shaakhaas right up to the time of Aadi Shankaraachaarya and thereafter during last more than ten centuries, many shaakhaas are out of practice due to various reasons and presently only seven shaakaas are in the practice of Guru shiShya parampara.

There is a need to continuously preserve these available shaakhaas which may likely to disappear in future due to various external forces acting in the country vigorously with the power of money and global politics. It is time for the intellectuals of Bharata dEsham to wake-up and work collectively to protect and preserve Veda Samskruti of Bharata dEsham, by empowering the Youth of Bharat dEsham, the future care takers of this great Indian Heritage , with suitable education of our correct history and culture.

The above background led to formation of this Veda Samskruti Samiti which is registered under Societies acts of Government of Telangana, with Regd. No. 961/2016 by Sri A.H. Prabhakara Rao, who is the Founder and President of the Samiti.

The **vEda vaaNee** e-journal, **ISSN 2583-9020**, is now publishing its **Volume 4, Issue 1, April 2026.**